16 పేజీలు | సంపుటి 6 సంచిక 18 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 1.3.77 1 రూపాయి

కాగడా

ఫిలింఫేర్ వాళ్ళకారు అరెస్టు
గుండెలు తీసినబంటు దీపకథ
జర్నలిజం: అక్కినేని భావాలు
అక్కినేనికి కాగడా జవాబు



ఎడిటోరియల్

రానున్నఎన్నికలు : కాగడా అంచనాలు

స్మగ్లర్స్‌ను పట్టేసింది ప్రభుత్వం. కాగా వాళ్ళు హేపీగా లేరు. స్మగ్లర్స్ మీద ఆధారపడి పెద్ద పెద్ద వ్యాపారాలు సాగించే వాళ్ళకి వ్యాపారాలు స్థంభించిపోయాయి. కాగా వాళ్ళు హేపీగా లేరు. బ్లాక్ మార్కెటీర్లూ తప్పుడులెక్కలు చూపించే వాళ్ళూ దొరికిపోయారు. కాగా వాళ్ళూ హేపీగాలేరు. డాక్టర్ల మీదా లాయర్ల మీదా ఎన్నో అంకులు వచ్చాయి. వాళ్ళూ హేపీగాలేరు. అప్పుతీసుకున్న వాళ్ళని తీర్చనక్కర్లేదంది ప్రభుత్వం! కాగా అప్పిచ్చేవాడు స్దంభించిపోయాడు. షాపులు మూసేశాడు, అప్పు తీసుకునే వాడికింక అప్పు పుట్టడం లేదు. బంగారమున్నా తాకట్టు పెట్టుకుని డబ్బిచ్చే నాధుడులేడు. కాగా సామాన్యుడి నిత్యజీవితయాత్ర గతుకుల్లో పడిపోయింది, పత్రికలమీద సెన్సార్‌షిప్ వచ్చింది. అనేక పత్రికల సర్క్యులేషన్ పడిపోయింది. విపరీతమైన రకరకాల పన్నులతో సినిమా పరిశ్రమ విసిగిపోయింది. ఎకౌంట్లూ బ్లాక్‌మనీ దొరికిపోయినతారలు కంగారు పడిపోయారు. కాగా సినిమా పరిశ్రమకు కూడా ఒక "గ్రౌజు" వుంది ప్రభుత్వంమీద. ఇలా చెప్పుకుంటూ పోతే ఎవరూ ఎక్కడా హేపీగా లేరు. కోటీశ్వరుడినుంచి సామాన్యుడి వరకూ యేవో కడగళ్ళే అనుభవించారు. అనుభవిస్తున్నారు. ఈ బాధలూ గాధలే యిప్పుడు జనతాపార్టీకిగాని మరో ప్రతిపక్షానికిగాని లభిస్తున్న బలం. తమ తమ కష్టాలకూ కడగళ్ళకూ ప్రభుత్వంలో వున్న పార్టీయే కారణమన్న నమ్మకం ప్రజలకేర్పడ్డనాడు ప్రతిపక్షాల్ని గెలిపిస్తూనే వచ్చారు. గత ఒకటి రెండు ఎన్నికల సందర్భాలు యీ సత్యాన్ని ఋజువు చేసి ప్రభుత్వ పక్షాన్ని తల్లక్రిందులు చేశాయి. దేశంలో ఆర్థిక పరిస్థితి బాగుందనీ ధరలు చాలా తగ్గిపోయాయనీ పాలకులూ వారి భట్రాజులూ చెబుతున్న కబుర్లలో నిజాయితీ కించిత్తుకూడా లేదన్నది ప్రజల నిత్యజీవితానుభవాల సారం. ప్రస్తుత పాలకపక్షంమీద సామాన్యుడికిగాని సర్వసుఖాలూ గలవాడికిగాని ఏదో ఒక రకం "కక్ష" ఏర్పడ్డానికి యివి మాత్రమే కావు కారణాలు. "ఎమర్జన్సీ" అంటే ఏమిటో మొదట సరిగ్గా అర్థం కాకపోయినా అది పంధొమ్మిది మాసాలపాటు పొడుగుసాగడంతో వివిధశాఖల ప్రభుత్వోద్యోగుల 'జులుం' దెబ్బ గట్టిగానేతిన్నారు ప్రజలు. దేశంలో ఎక్కడ ఏం జరుగుతోందన్నదీ తెలియకపోయేసరికి అదో రకం నిరాశా నిస్తేజం ఆవహించాయి. ఇవన్నీ కారణాలు యిప్పుడు ప్రతిపక్షాలు "మేమే గెలుస్తాం" అన్న వాతావరణం ఏర్పడ్డానికీ, ప్రభుత్వపక్షం తనను తాను సమర్ధించుకోవడంతో సతమతమై పోతుండడానికీ. "అఫెన్స్"లో వుండవలసిన ప్రభుత్వం డిఫెన్స్‌లో పడిపోగా "డిఫెన్స్"లో బ్రతకాల్సిన ప్రతిపక్షాలు "అఫెన్స్"లోకి పుంజుకున్నాయి. శ్రీ జలగం వెంగళరావునాయకత్వంలో ఆంధ్రదేశంలో పాలకపక్షం పరస్పరస్పర్ధలు లేకుండా ఏకీకృతం కాగలిగిందిగాని తక్కిన రాష్ట్రాల్లో గుద్దులాటలూ విడిపోవడాలూ వేరై పోవడాలూ బాహాటంగా బైటపడ్డాయి. కాగా రానున్నఎన్నికల్లోఆంధ్రప్రదేశ్ లో పాలకపక్షానికి అటూయిటూగా సగం స్థానాలు రావచ్చు. తమిళనాడులో ప్రజాభిమానంగల యం. జి, ఆర్.తో చేతులు కలిపిందిగనుక మూడు వంతుల్లో ఒక వంతు స్థానాల్ని రాబట్టుకోవచ్చు. కేరళలో సగం రావచ్చు. కర్నాటకలో మూడింట రెండు వంతులు రాబట్టుకోవచ్చు. పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, బీహారులలో నాలుగింట ఒక వంతుకు మించి సాధించుకోగలిగింది వుండదు. రాజస్థాన్‌లో మెజారిటీ సీట్లు వస్తాయి. మధ్యప్రదేశ్ లో కూడా మెజారిటీ సీట్లు వస్తాయి. ఒరిస్సా కూడా అటూ యిటుగానే వుంది. కొద్ది రోజుల్లో శ్రీమతి గాంధీ 'ఎమర్జన్సీ' రద్దుచేసినా ప్రజల మీద ఆ 'యింపాక్ట్' అంతగా వుండదు. యీలోగా అగస్టు విప్లవవీరుడు జయప్రకాష్‌కేదైనా జరిగితే ఆ 'వేవ్' మరింత అడ్డం తిరగవచ్చు. కాగా 'ఎమర్జన్సీ'వల్ల ప్రజల్లో క్రమశిక్షణ ఎంత వచ్చిందో చెప్పలేం గాని ముమ్మరంగా వ్యతిరేకతనే కొనితెచ్చుకుంది పాలకపక్షం. పై అంచనాల్నిబట్టి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినా జనతాపార్టీ గెలిచినా పెద్ద మెజారిటీతో మాత్రం ఏదీ గెలవక పోవచ్చు. ప్రతిపక్షాలు చెప్పే "సేవ్ డెమోక్రసీ" స్లోగన్ పట్టినంతగా పాలకపక్షం చెప్పే "స్టెబిలిటీ" లెక్చర్లు ఎక్కడంలేదు సామాన్యుడి బుర్రకు! గత ఎన్నికలకు ముందు పాకిస్తాన్‌తో వచ్చిన యుద్ధం బాగా కాపాడింది ప్రభుత్వ పక్షాన్ని. అలాటి "అపురూప" సంఘటన మరేదైనా తోడైతే తప్ప అంతటి మెజారిటీతో యీ ఎన్నికల్లో రాదు! రాలేదు!!



చిరాకూ సీరియస్‌నెస్సూ రాకూడదు ఆడదానికి. అందగత్తెలకు అసలే వుండకూడదు ఆ రెండూ. చేతుల్లో ఏదో గ్రంధరాజం కూడా కనిపిస్తోంది గనుక 'రాజాకోరిన రోజా' లో వాణిశ్రీని విద్యాధికగా కూడా వూహించుకోవచ్చునునం. అందగత్తె —అయినా విద్యాధిక — పొలిటీయన్‌కైతే అందంగాని ఆ సీరియస్‌నెస్ మామూలు స్త్రీకి అందంకాదు!

ఎన్నికలు : ఓట్లు: కొందరి పదవుల కోసమేనా !!

శశాంక నరేంద్రగుప్తుడు గుప్తసామ్రాజ్యపు కడపటి చక్రవర్తి. అతడి బాల్యదశలోనే సామ్రాజ్యం శిధిలావస్థకు చేరుకుంది. వర్ధన వంశం విజృంభించింది. బాల్యంలో శశాంకుడికి యశోధవళదేవుడు గురువు. గుప్త సామ్రాజ్య వైభవాన్నిగురించీ చంద్రగుప్త సముద్రగుప్తుల వీరవిక్రమ విశ్వరూపాల్ని గురించీ నూరిపోశాడు శశాంకుడికి. పదేళ్ళ వయస్సు వచ్చేసరికి తనబాధ్యతలు తనకు అర్ధమైపోయాయి ఆ కుర్రాడికి. ధైర్య స్థైర్య సాహస విక్రమోచిత కృత్యాల్లో ఎంతో ముందడుగు వేశాడు. క్రమంగా పెరిగి కాస్త పెద్దవాడయాడు. వర్ధన వంశంతో 'సామంగా' రాజీకి యత్నించాడు. కుదర్లేదు. ముఖాముఖీ పోరాటంలో రాజ్య వర్ధనుణ్ణి మట్టి తినిపించాడు. అతడి తమ్ముడైన హర్షవర్ధనుడి 'చుట్టు తిరిగి కొట్టు' పధకంలో పడిపోయి అస్తమిస్తూ కూడా ఒక మంచి స్నేహితుణ్ణి సాధించుకున్నాడు. ఆ స్నేహితుడే ఆంధ్ర పులకేసి. పులకేసి హర్షుణ్ణి ఆగ్రహోదగ్రుడై హిమాచలాల వరకూ తరిమికొట్టాడు.

కాగా చిన్నప్పట్నుంచీ మనం నేర్చుకున్నదేదో మనకు ఒక చరిత్రను సృష్టిస్తుంది. వ్యక్తికేకాదు దేశానికీ జాతికీ కూడా ఒక సుదృఢమైన చరిత్ర ఏర్పడాలంటే అందుకు చైతన్యం అవసరం. చైతన్యమన్నది విజ్ఞానం నుంచి పుట్టాలి. విజ్ఞానం అన్నది విద్యనుంచి రావాలి. స్వాతంత్ర్య సముపార్జన తర్వాత మన విద్యావిధానం మరీ మంట గలిసిపోయింది. పదేళ్ళ కుర్రాడికికూడా కుళ్ళురాజకీయాలు అలవడుతున్నాయి తప్పితే సక్రమమైన చైతన్యంగాని విజ్ఞానంగాని జాతిచరిత్రను గురించి తెలుసుకోగల అవకాశం గాని చారిత్ర్యకపురుషుల్ని అవగాహనచేసుకోగల ఆత్మోన్నతిగాని అలవడడం లేదు. ఇందుకు ప్రజల్ని నిందించి ప్రయోజనంలేదు. గాంధీయెవరో నెహ్రూయెవరో యింకా కావాలంటే ఇందిరాగాంధీ ఎవరో ప్రజల చెవుల్లో సదా ప్రోపగాండా చేస్తున్న విద్యాశాఖయంత్రాంగం (కేవలం ఓట్లకోసం!) సుభాష్‌చంద్రబోస్‌ఎవరో జయప్రకాష్ ఎవరో చంద్రశేఖర్‌అజాద్‌ఎవరో భగత్‌సింగ్‌ఎవరో లాలా లజపతిరాయ్ ఎవరో టిప్పుసుల్తాన్ ఎవరో ఏదీ ఎవర్నిగురించీ చెప్పడంలేదు. జయప్రకాష్‌ను 'రియాక్షనరీ'గా చిత్రిస్తున్న పాలకవర్గం బ్రతికుండి ఎదురుతిరిగితే సుభాస్‌చంద్రబోస్‌ను దేశద్రోహి అని ఎందుకు అనదు? అనగలదు. రాజకీయాలు చరిత్రకూ చారిత్ర్యక పురుషులకూ యింత బురద పులుపుతున్నాయి తప్పితే ప్రజలకు చారిత్ర్యక విజ్ఞానాన్నీ సముచితమైన చైతన్యాన్నీ నేర్పడంలేదు!

మన జాతి ఉన్నతినిగురించీ మనజాతి చరిత్రనుగురించీ మనజాతిచారిత్ర్యక పురుషుల్ని గురించీ తెలియజెప్పలేని విద్యావిధానం ఒక విద్యావిధానం కాదు. గాంధీ నెహ్రూ సుభాస్ అందరూకూడా ఆదర్శపురుషులౌతారు జాతికి సరైన సైంటిఫిక్ ఎనాలిసిస్‌తో చరిత్రను చెప్పగలిగితే. వారి జీవితాలు 'ఇన్‌స్పైర్' చేస్తాయి జాతిని. జాతి ముందుకు నడుస్తుంది. ఓటు అంటే ఏమిటో దాని విలువయేమిటో ఎందుకుగాను ఎవరికి వెయ్యాలో యివన్నీ అర్ధమౌతాయి. నైల్ నది ఎక్కడుందో ఓల్గా ఎక్కడుందో అమెజాన్ పొడవెంతో బొబ్బిలియుద్ధం తర్వాత క్లైవ్ శ్రీకాకుళందాకా ఎందుకు కొట్టాడో తళ్ళికోట యుద్ధం ప్రభావం మన జాతిమీద ఏ దెబ్బతీసిందో యివన్నీ అవసరమే జాతికి. చరిత్రలూ చారిత్ర్యకపురుషులూ చారిత్ర్యక గాధలూ ఎనలేని ప్రభావాన్ని చూపిస్తాయి ప్రజలమీద—క్రమబద్ధంగా ప్రజల ఉన్నతికోసమే విద్యావిధానం సాగిననాడు. విద్యావిధానంలో మార్పులురానిదే జాతికొకచైతన్యమూ విజ్ఞానమూ అలవడనిదే యీ ఎన్నికలకు ఒకవిలువా యీ ఓటుకు ఒక శక్తీ ఏర్పడవు. పదవుల్లో వున్న వాళ్ళు పదవుల్ని నిలుపుకుందుకూ, పదవుల్లో లేనివాళ్ళు ఆ పదవుల్ని లాక్కుందుకూ మాత్రమే పనికొస్తాయి! తన గురించీ తనచరిత్రగురించీ తన జాతి చరిత్ర గురించీ తనకు తెలియని వ్యక్తి వ్యక్తికాదు. ఆ జాతి జాతికాదు, ఈ ఓటుకి ఒక ఫలితం రాదు!! వుండదు!

ముఖచిత్రాలు : పి. ఎ. పి. వారి 'ఆలు మగలు' లో వాణిశ్రీ

20 పేజీలు సంపుటి 1 సంచిక 20 (15 వ సంవత్సరం ప్రచురణ) (పక్ష పత్రిక) 1 ఫిబ్రవరి '70 50 పైసలు

కాగడా

* ★ ఎ. ఎన్. ఆర్. చిలిపి ఛలోక్తులు
* ★ అన్నపూర్ణా ప్రెస్ కాన్ఫరెన్సు న్యూస్
* ★ సోషలిజం : న్యాయ మూర్తుల వ్యాఖ్యలు
* ★ సెక్సు చిత్రాలు : జానకి కంటగింపు
* ★ విద్యార్థులారా! సిగ్గు సిగ్గు!! కాదంటారా!

72 లో యిండియాకు డిక్టేటర్ షిప్!



1972లో ఇండియాలో డిక్టేటర్ షిప్‌కు నాందీ ప్రస్తావన జరుగుతుందని ప్రఖ్యాత జ్యోతిష్కులు శ్రీ ప్రధాన్ 1958లో ఒక వ్యాసం ప్రచురించారు. ఆ వ్యాసాన్ని తెలుగులోకి అనువదించి 1958లోనే కాగడా రెండుసార్లు ప్రకటించింది. 1971లో 'ఇందిరా వేవ్'ను చూసి ఆజ్యోతిషం నిజం కాబోతోందా అన్న అనుమానంతో 71లో పై హెడ్డింగుతో తిరిగి ఆ జ్యోతిషాంశాలను ప్రచురించడం జరిగింది. ఆ సంచిక ఫోటోస్టాట్ యిది! ఆ జ్యోతిషాంశాలు యీ పేజీలో మరోసారి చదవండి!

మాటా-మంతీ

శ్రీమతి ఇందిరాగాంధీ 1975 లో ఎమర్జన్సీ డిక్లేర్ చేసింది. ప్రతిపక్షాల వాళ్ళని జైళ్ళలోకి తోసింది, కొన్ని రాజకీయ వ్యవస్థల్ని నిషేధించింది. పత్రికల మీద సెన్సార్‌షిప్ విధించింది. "మైసా" అంది. "డి.ఐ.ఆర్" అంది, ఏమేమో అంది. రాజకీయ స్వాతంత్ర్యం వాక్ స్వాతంత్ర్యం పత్రికాస్వాతంత్ర్యం అన్నీ నశించిపోయాయి. " డిక్టేటర్ షిప్ " అనడానికి యింతకంటె నిర్వచనాలు అనవసరం అంటున్నారు అనేకమంది.

1972 నుంచి ఇండియాలో డిక్టేటర్ షిప్ ప్రారంభమౌతుందని 1958 సంవత్సరంలోనే ప్రపంచ విఖ్యాత జ్యోతిశ్శాస్త్ర వేత్త యశ్వంతరావ్ కేశవరావ్ ప్రధాన్ ధృవీకరించారు. 1958వ సంవత్సరంలో "ఫిల్మిండియా"లో (ఇప్పటి 'మదరిండియా') ఆయన పైధృవీకరణకు చెందిన భారతదేశపు భవితవ్యం" అన్న వ్యాసం ప్రకటించారు. ఆయన ప్రకటించిన ఆ రచనను తెలుగులోకి అనువదించి 10-11-58 కాగడాసంచికలోనూ 25-12-58 కాగడా సంచికలోనూ ప్రచురించడం జరిగింది.

శ్రీ యశ్వంతరావ్ కేశవరావ్ ప్రధాన్ 1924 లో ప్రచురించిన "జోతిర్మాల"లో 1947లో భారతదేశానికి స్వతంత్రం వస్తుందని నిర్ణయించారు. ఆయన నిర్ణయించి నట్టే 1947లో భారతదేశం స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకుంది.

1958లో ఆయన ఫిల్మిండియాలో ప్రచురించిన "భారతదేశపు భవితవ్యం"లో 1963–64 సంవత్సరాలు పండిట్ నెహ్రూకు గడ్డుకాలమని అభివర్ణించారు, "ఈ సంవత్సరాల్లో పండిట్ నెహ్రూ యీప్రపంచానికి దూరమైపోయే సూచనలు బాగా గోచరిస్తున్నాయి. గ్రహకూటమి ఆవిధంగా హెచ్చరిస్తోంది. నెప్ట్యూన్ శాటరన్ గ్రహాలు సర్వాధికారాన్నీ చలాయిస్తున్నాయి. కాగా 1964 ఫిబ్రవరి ఏప్రిల్ మే నెలలు ఆయన అంతిమయాత్రకు దారి చూపిస్తున్నాయి" అన్నారాయన ఆ వ్యాసంలో సరిగ్గా అదే జరిగింది. జ్యోతిషాంశాలను నిజంచేసి శ్రీ నెహ్రూ అస్తమించారు.

పండిట్ నెహ్రూ జన్మదినాన్ని గురించి వివిధాభిప్రాయాలున్నాయి. ఖచ్చితమైన జన్మదినం ఎవరికీ తెలియదు. కాగా శ్రీ ప్రధాన్ నెహ్రూజీ జన్మదినాన్ని ఎలా కనుగొన్నదీ యిలా అభివర్ణించారు.

"నెహ్రూజీ జీవితంలోని అనేకానేక ముఖ్యసంఘటనలకు సంబంధించిన తేదీలు ఆధారంగా ఒక్కొక్క సంవత్సరం వెనక్కు వెడుతూ పరిశీలించుకుపోగా ఆయన జన్మదినం సుగమంగానే నిర్ణయించుకోగలిగాను. 1889 నవంబరు 14వ తేదీ ఉదయం 11 గంటల ప్రాంతంలో ఆయన జన్మించివుండాలి. జన్మకాలాన్ని బట్టి సూర్యుడు పరిపాలకుడు. ప్రవర్ధమానంగా సూర్యుడు విజృంభించేసమయంలో జన్మించిన వ్యక్తి గొప్ప రాజకీయవేత్తగాని మహాకవిగాని కావాలి" అంటూ శ్రీ ప్రధాన్ తన వివరణను యింకా యిలా విశదీకరించారు. "నెహ్రూజీ జన్మకాల నక్షత్రాన్ని యిదమిద్ధంగా నిర్ణయించలేకపోయాను, కాగా ఆయన అంతిమ ఘడియలు ఒక్క రోజు అటూ యిటూగా నా నిర్ణయానికి సరిపోక తప్పదు. అంతకంటె తేడారాదు"

సరిగ్గా అలాగే జరిగింది!

నెహ్రూజీ ఎలా అస్తమిస్తారో ఏపరిస్థితుల్లో అస్తమిస్తారో యిలా వర్ణించారు శ్రీ ప్రధాన్. "1960 నుంచి 63 వరకూ నెహ్రూజీ గ్రహకూటమిని బట్టి అనారోగ్యానికీ నరాల బలహీనతకూ గురి కావలసి వుంది. దేశంలో అవినీతి వాతావరణం ప్రబలుతుంది. సరిహద్దు దేశాలతో యుద్ధ ప్రమాదాలు సుదృఢంగా గోచరిస్తున్నాయి. భారతదేశానికి ప్రమాదకరమైన రోజులివి."

శ్రీ ప్రధాన్ 1958లో వ్రాసిన యీ వాక్యాలు ఎంతగా నిజమయ్యాయోచైనాతో ఏర్పడ్డ యుద్ధం, అందునా కొంతఓటమీ ఆయన్ను ఎంతగా కృంగదీసి చివరికి అంతిమయాత్రకు దారిచూపించాయో భారత ప్రజలకు తెలుసు!

1958 ఫిల్మిండియాలో ఆయన (శ్రీ ప్రధాన్) వ్రాసిన అదే వ్యాసంలో "1960 నుంచి 65 వరకూ సరిహద్దు దేశాలతో యుద్ధప్రమాదం" గురించి నిస్సందేహంగా స్పష్టీకరించారు. చైనాతో యుద్ధమూ పాకిస్తాన్‌తో యుద్ధాలూ మనకు తెలిసినవే! "పాకిస్తాన్ విపరీత పరాజయాలతో కృంగిపోయి భారత్‌లో అంతర్భాగం అయిపోగలదు" అనికూడా అన్నారాయన. కాని లాల్‌బహదూర్ శాస్త్రి మానసిక ఔన్నత్యం వల్ల పాకిస్తాన్ యిప్పటికీ నిలబడివున్నదన్నది మనకు బాగా తెలుసు!

1958లో ఆయన (శ్రీప్రధాన్) ప్రచురించిన అదేవ్యాసంలో "1969లో భారత జాతీయకాంగ్రెస్‌పతనం" అనికూడా ఘంటాపథంగా ధృవీకరించడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ ఛిన్నాభిన్నమై రెండుగా చీలిపోయిన కాలం 1969 సంవత్సరమేగదా!! "1963లో దీని పతనావస్థకు నాంది ఏర్పడుతుంది. 69లో యీ మహాసంస్థ పతనం పూర్తి అవుతుంది" అన్నారాయన!—ఏం జరిగిందో మనకుతెలుసు!

జ్యోతిశ్శాస్త్రమనేది ఒకటి వుందనీ, దాన్ని యిప్పటికీ సక్రమంగా నిర్వచించి ధృవీకరించగల మహానుభావులు కొందరున్నారనీ పాఠకులు గుర్తించడానికి పై ఆధారాలకంటె మరే ఆధారాలు కావాలి!!

1958లో ప్రచురించబడ్డ అదే వ్యాసంలో శ్రీ యశ్వంతరావ్ కేశవరావ్ ప్రధాన్ "1972లో ఇండియాలో డిక్టేటర్ షిప్‌కు నాంది జరుగుతుంది" అని ఖచ్చితంగా పేర్కొన్నారు. అదే హెడ్డింగుతో అప్పట్లో ప్రచురింపబడ్డ కాగడా ముఖచిత్రాన్ని ఫొటోస్టాట్ తీసి యీ పేజీలోనే ప్రచురించడం జరిగింది పాఠకుల నమ్మకంకోసం.

"1972లో ఇండియాకు డిక్టేటర్ షిప్!" శ్రీ ప్రధాన్ వ్రాసిన ఎన్నో అంశాలు ఋజువుకాగా యిది మాత్రమెందుకుకాదు? అన్న ప్రశ్న మనం వేసుకుంటే "ఫలితం ఏమిటో తేలేరోజు మనకు చాలా దగ్గర్లోనే వుంది" అన్నాడు కాగడాశర్మ 1-2-71 కాగడాలో నాలుగవ పేజీలో అప్పటి ఇందిరాగాంధీ రాజకీయాల్నీ మనస్తత్వాన్నీ సమీక్షిస్తూ! పాఠకులవద్ద పాతకాపీవుంటే తిరగేసుకుందురుగాక!

ఇప్పుడు ఇందిరా గాంధీ తాను ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడం కోసమే అప్పుడు ఎమర్జన్సీ డిక్లేర్ చేశానంటోంది! "1972 లో యిండియాలో డిక్టేటర్ షిప్‌కు నాందీ ప్రస్తావన" అన్నాడు శ్రీ ప్రధాన్ 1958 లో! ఏది నిజమో—ఏది నిజమైందో వూహించుకోవడం కష్టంకాదు.

"ఈ ఎలక్షన్సే ఆఖరు ఎలక్షన్సే మనకు. ఇప్పుడుకూడా కాంగ్రెస్ గెలిస్తే మరో పాతికేళ్ళవరకూ మనకు మరి ప్రజాస్వామ్యం వుండదు. సంకెళ్ళలో జీవించవలసిందే"— అని హెచ్చరిస్తున్నారు శ్రీ జయప్రకాష్ నారాయణ!" —

"నెహ్రూజీ బ్రతికుంటే జీవితానికి సంబధించిన యీసంధ్యాసమయంలో నాలాగే కూతురు కారణంగా జైలుకు పోయుండేవాడు." అనికూడా అన్నారాయన. బయట వుండి సుభాష్‌చంద్రబోసూ లోపల "అండర్‌గ్రౌండ్"లోకిపోయి జయప్రకాషూ ఆనాడు విప్లవశంఖం పూరించి వుండకపోతే ఏంజరిగివుండేది? జయప్రకాష్ యిప్పటికీ బ్రతికి మనమధ్యవున్నారు. సుభాష్‌బోస్ పోయారు. అంతేతేడా. శ్రీజయప్రకాష్ కూడా అప్పుడే ఏవిమాన ప్రమాదంలోనో చచ్చిపోయివుంటే ఎంతబాగుండేదిప్పుడు మనపాలకుల వైభవానికి! గాంధీ, నెహ్రూ యిత్యాదులందరూ జైళ్ళలో ఫస్టుక్లాస్ కంఫర్ట్సుతో కావలసిన సదుపాయాలన్నీ

(తరువాయి 15వ పేజీలో)

సమీక్ష

వయస్సు మళ్ళిందికూడా లంగా ఓణీల్లో అందంగా కుర్రపిల్లలా కనిపిస్తుంది: కథ పాతదే అయినా కొత్త దర్శకుడు యూత్‌ఫుల్ కిక్ యివ్వడంవల్ల బాగుంది 'సావాసగాళ్ళు' చిత్రం

అనగనగా యిద్దరు సావాసగాళ్ళు. ఒకరుగుమ్మడి. మరొకరు సత్యనారాయణ. గుమ్మడి సాత్వికస్వభావి. ఋజువర్తనుడు. సత్యనారాయణది మంచి మనస్సే గాని ఆడంబర స్వభావి. అధికుణ్ణి అన్న అహం గలవాడు. మనస్తత్వాలు వేరు వేరైనా యిద్దరూ ఎంతో అన్యోన్యత గల సావాసగాళ్ళు. ప్రభ సత్యనారాయణ కూతురు. తండ్రి మనస్తత్వమే వచ్చింది. కాని తండ్రికున్న మంచి మనస్సు ఎదగ లేదు. జయచిత్ర గుమ్మడి కూతురు. తండ్రి మనస్తత్వాన్ని పుణికి పుచ్చుకుని పుట్టింది. గుమ్మడి యింట్లో ఒకగదిలోకి అద్దెకు చేరిన యువకుడు కృష్ణ. పడుచు పిల్ల కలకల్లాడే కొంపలోకి అందగాడైన యువకుడొకడు అద్దెకొస్తే ఏం జరుగుతుందో అదే జరిగింది చివరికి! మాటా మాటా చూపూ చూపూ మొదట ఆదోలా కలిపినా, తర్వాత వయసు పోకడల్ని బట్టి ఒకటై పోతారు. కట్నం యివ్వనని వచ్చిపోయే పెళ్ళికొడుకుల్నందర్నీ గుమ్మడి తిప్పి కొట్టేస్తుంటే "నన్ను నడివీధిలో పారేస్తున్నావు రోజుకోసారి" అని గోల పెడుతుంది జయచిత్ర. "మీకభ్యంతరం లేకపోతే మీ అమ్మాయిని నాకివ్వండి" అని కృష్ణ అనగ్గానే కాళ్ళమీద పడిపోతుంది ఆ పిల్ల.

ఐశ్వర్యదాహంగల ప్రభ ఐశ్వర్యంవుందనుకుని మోసపోయి అల్పుడైనగిరిబాబును పెళ్ళాడుతుంది.జయచిత్రను పెళ్ళాడిన కృష్ణ గిరిబాబుతో పార్ట్నర్‌గా చేరి తన "కళాత్మక కృషితో బాగా డబ్బు గడిస్తాడు. గిరిబాబును నమ్మి వ్యాపారం అతడి చేతుల్లో పెట్టెయ్యగా ప్రభ దుర్బోధలతో గిరిబాబు చివరికి కృష్ణను మోసం చేస్తాడు, ధనమదంతో గిరిబాబూ ప్రభా ఎంతో అవమానిస్తారు జయచిత్రనూ కృష్ణనూ. చిట్టచివరికి కన్నతండ్రినే తండ్రి అని చెప్పుకుందుకు సిగ్గుపడే స్థాయిలో ప్రభా, ప్రభ తండ్రినికూడా తనకన్న తండ్రిగా చూసుకునే స్థాయికి కృష్ణా ఎదిగిపోతారు.గిరిబాబు స్మగ్లర్స్‌తో కలుస్తాడు. పోలీసులు తరవడం, కృష్ణ కాపాడడం అన్నీ మామూలే —అదే క్లైమాక్స్!

ఈ చిత్రంలో నటనలో ఫస్టుమార్కు జయచిత్రది. కృష్ణ చక్కగా రాణించాడు. ఎంతో కొంత పాత వాసనకొడుతున్నప్పటికీ యీ కథకు "యూత్ ఫుల్ కిక్" విపరీతంగా యిచ్చాడు యువ దర్శకుడు శ్రీబోయిన సుబ్బారావు. ఈ కథనే ఏ ప్రకాశరావుగారో నడిపివుంటే మరో సెక్రటరీ అయి వుండేది. జయచిత్ర నటనలోనేకాదు పరువాల పరికిణీలో మరింత పెళపెళ్ళాడి పోయింది.

సహజంగా అహం తొంగిచూసే ముఖం గలది గనుక ప్రభ గిరిబాబుకు భార్యగా పాత్రలో జీవించింది. గిరిబాబు యిప్పుడు మనకున్న ఫస్టురేంక్ విలన్ అన్నది మరోసారి నిరూపించుకున్నాడు. నిజానికి యీ పాత్రధారులందర్నీ తలదన్ని రాణించారు గుమ్మడీ సత్యనారాయణా. అవమానాల బరువుతో పరివర్తనలో పడ్డ పాత్రగా సత్యనారాయణ కళ్ళ తడిపెట్టిస్తాడు ప్రేక్షకులచేత.

పాటలు మరీ గొప్పగా లేకపోయినా—ఫరవాలేదు. కథకూ కథనానికీ అడ్డుపడి తలనొప్పి తేలేదు. శ్రీ రామానాయుడు తన ఉేస్టునూ బేనర్ వేల్యూనూ కడు చక్కగా కాపాడుకున్నారు మరోసారి యీచిత్రంతో. "ఇది రామానాయుడు చిత్రం" అని వేసుకోక పోయినా వేసుకోవలసిన స్థాయికి ఎదిగిపోయాడంటే అతిశయోక్తి కాదు.



మనిషి ఎక్కణ్ణుంచి వచ్చాడో ఆ దారికోసమే అన్వేషిస్తూ వుంటాడు సహజంగా.పవిత్రమైన ప్రేమలో మాతృత్వాన్నికూడా జోడించగల శుద్ధాంగనలు కొద్దిమందే వున్నారు యీ రోజుల్లో. శృంగార మన్నది ఒడిలోంచి ప్రారంభమైనప్పుడే వాళ్ళలో ఆదోరకం థ్రిల్ ప్రారంభమౌతుంది. అమృతా ఫిలిమ్స్ వారి "యీనాటి యీబంధమేనాటిదో"లో చూడగలరు యీఒడిలో దూర్చిన మగవాడి తల దృశ్యాన్ని ప్రేక్షకులు!

అవీ యివీ

కొత్త కాంతులు ప్రసరించిన ఫిబ్రవరితారలు

ఫిబ్రవరి 25న రెండు చిత్రాలు విడుదల అయాయి. ఒకటి జడ్జీగారి కోడలు. రెండోది స్వర్గానికి నిచ్చెనలు. రెండూ రెండే, చాలా ఉదాత్తమైన చిత్రాలు. జడ్జీగారి కోడలుకు అధినేత కెమెరా రామకృష్ణ. స్వర్గానికి నిచ్చెనలు చిత్రానికి అధినేత "తెలుగు ఫిలిం" "ఫిల్మాలయ" పత్రికల సంపాదకుడు శ్రీరామచంద్రన్.

రెండు చిత్రాలూ ఎంతో బాగున్నాయి అన్న టాక్ వచ్చేసిన తర్వాత మద్రాసులో రెండు చిత్రాల్నీ రెండుచోట్ల ఒకే సమయంలో ప్రదర్శనలు యిచ్చారు నిర్మాతలు. దేనికి వెళ్ళాలో అర్థం కాక తేల్చుకోలేక సతమతమై పోయి ఏదో ఒకదానికి వెళ్ళి రెండో దాన్ని చూడలేక పోయామే అని బాధ పడిపోయారు చాలామంది మహిళలు. అంటే యిద్దరూ యిద్దరే అనిపించుకున్న నిర్మాతలు అభినందనీయులు.

చిత్రమేమిటంటే రెండు చిత్రాల్లోనూ కూడా హీరో రామకృష్ణే. ఎన్నాళ్ళు గడిచినా ఎంతకూ ఎదగడేమిటి (నటనలో) అనిపించుకుంటున్న రామకృష్ణ యీ రెండు చిత్రాల్లోనూ వింధ్యసాత్పురాల ఎత్తుకు ఎదిగి కూర్చున్నాడు ప్రేక్షకుల్ని విభ్రాంతి పరుస్తూ. జడ్జీగారి కోడలులో ఒకవైపు సెంటిమెంటూ మరోవైపు "ఉద్యోగబాధ్యత" గల పోలీసు ఆఫీసరుగానూ; స్వర్గానికి నిచ్చెనలులో ఒకతెను ప్రేమించి ఆమె కారణంగానే మరొకతెకు పుస్తికట్టి అటూ యిటూ మధ్య నలిగిపోయిన మంచిమనసు గలవాడుగానూ చాలాచక్కగా రాణించాడు రామకృష్ణ. నటీనటులెంత గొప్పవాళ్ళైనా ఎంతచేత కానివాళ్ళయినా అప్పుడప్పుడు పాత్రలు వాళ్ళని ఎంత పైపైకి నడిపిస్తాయో వూహించుకోవచ్చు యీ చిత్రాలతో. రామకృష్ణ యీస్థాయిని నిలపుకోవాలంటే యిలాటి పాత్రల్నీ కథల్నీ మాత్రమే ఎన్నుకోవాలి. జడ్జీగారికోడలులో అక్రమంగా మీదపడ్డ అభియోగాలతో నలిగిపోయినపాత్రగా జయప్రద ఎంతచక్కగా రాణించిందో, స్వర్గానికినిచ్చెనలులో పేరాశలు పెంచుకుని సుఖజీవితాన్ని దూరంచేసుకున్న అభాగ్యురాలుగా జయచిత్ర అంతకంటె మహోన్నతంగా భాసించింది. స్వర్గానికి నిచ్చెనలులో దాదాపు ఆద్యంతమూ జబ్బుమనిషిగానే కనిపించినా ప్రభ కూడా ప్రేక్షకుల సానుభూతిని విపరీతంగా రాబట్టుకుంది. సిరిసిరిమువ్వ తర్వాత చంద్రమోహన్‌కు మరోమంచి పాత్రగల చిత్రం స్వర్గానికినిచ్చెనలు. మొత్తంమీద రామకృష్ణకూ చంద్రమోహన్‌కూ ప్రభకూ జయచిత్రకూ అఖండఖ్యాతితేగల ఉత్తమ చిత్రాలు కూడాయివి! జడ్జీగారికోడలుకు దర్శకత్వం వహించిన శ్రీ వి. మధుసూదనరావు ప్రజ్ఞా ప్రాభవాలకు ప్రత్యేకించి యోగ్యతా పత్రం ప్రచురించనక్కర్లేదిక్కడ. స్వర్గానికి నిచ్చెనలు చిత్రాన్ని అతి రసవత్తరంగా తీర్చిదిద్దిన ఎన్. గోపాలకృష్ణ ప్రత్యేకంగా అభినందనీయుడు.

ఎడిటర్స్ మెయిల్

ఎస్. ఆర్ అవధాని—రాజమండ్రి

మీ జవాబులు చదువుతుంటే నవ్వొస్తోంది. అవకాశం దొరికితే పర్వీన్‌బాబీ అయినా ఒకటే, అవసరాన్నిబట్టి పనిమనిషైనా ఒకటే అన్నారు. ఇంతేనా మీటేస్టు?

అక్కడ అవకాశం అన్నాను. ఇక్కడ అవసరం అన్నాను. అవకాశాలు జన్మకో శివరాత్రి అన్నట్టు వస్తాయి. అవసరం ప్రతిరోజూ వుంటుంది. నెహ్రూగారు చచ్చిపోతే హోటళ్ళూ కిళ్ళీ షాపులూ అన్నీ కట్టేస్తే తిండి లేక మాగిపోయిన అరిటిపళ్ళూ సిగరెట్లు లేకపోతే ఎవరిదగ్గరదో ఒక ఛార్మినార్ సిగరెట్టూ వాడుకున్నామా లేదా? భరించలేని కోరికున్న వాడికి సమయానికి ఏదైనా ఒకటే. ఇంక టేస్టు అన్నారు. పర్వీన్ బాబీ పని మనిషిలా సవ్యంగా సహకరిస్తుందన్న గ్యారంటీ ఎక్కడ వచ్చింది గనుక!

సూది రంధ్రమైనా సరిపెట్టుకోగలరు మీరు, గంగాళమైనా భరించగలరు? ఎలా సాధ్యం గంగాళాన్ని భరించడం మనలాటి కుర్రవాళ్ళకి?

లెక్కప్రకారం దూకగలగాలే గాని చిన్నసయ్యి అయినాఒకటే బ్రహ్మాండమైన సముద్రమైనాఒకటే దూకాలన్న కోరికున్న వాడికి. మదించిన దున్నపోతును ఓ చిన్న గునపం దిగేసి దానికి కట్టిపారేస్తే చస్తే కదల్లేదు అటూ యిటూ తిరుగుతూ అక్కడే కూర్చుంటుంది. గంగాళం లెక్కేమిటి గునపాన్ని బెసక్కుండా పాతగలిగిన మగాడికి!

మీ జవాబులు చూస్తుంటే మీకు తెలుపుకంటె నలుపుమీద మోజెక్కువ అనిపిస్తోంది, నిజమేనా? ఎవరైనా 'ఫెయిర్'గా వుండే పిల్లల్ని కోరుకుంటారు. మీరు అందుకు భిన్నం! కారణం?

తెలుపంతా తెలుపుకాదు. తెలుపులో ఒక రకం "జీవం" వున్నప్పుడే ఆ తెలుపు తెగ ఆకర్షిస్తుంది. "జీవం" లేని తెలుపు నిస్తేజంగా వుంటుంది తెల్ల ఫాంటుకు కంకర బూడిద అంటుకున్నట్టు! నలుపుకు ఆయిబ్బంది వుండదు! 'జీవం' లేక పోయినా నలుపులో అది గోచరించదు. ఎర్ర ఫాంటుమీద ఎర్ర దుమ్ము ఎంతపడ్డా ఒకటే. కళ్ళో పళ్ళో బాగుండి కమ్మగా నవ్వగలిగిననాడు నలుపుకున్న నావళీకం తెలుపు కుండదు, అదీగాక నేను నల్లదాన్ని అనే భావంగల ఏ ఆడదీ ఏ రకమైన అహమూ చూపించదు మగవాడి దగ్గర. తూకంవేసి అమ్మేస్తున్నప్పుడు చిత్తుకాగితంలా యిమిడిపోతుంది మగవాడి తక్కెట్లో. ఇదోరకం సైకాలజీ. తెల్లగానో ఎర్రగానో వుండే అందగత్తెననుకున్నది అలాకాదు. ఎంతో కొంత నాకు మగవాడే లొంగి చస్తాడన్న ధీమాప్రదర్శిస్తుంది. నల్లటి కృష్ణుడంటే పడి చావలేదూ పదహారువేల మంది గోపికలు? నలుపు నాణ్యతను గురించి నాఅభిప్రాయంకూడా అదే!

టి. ఎస్. వి. పిళ్ళె—హైదరాబాద్

ఎమర్జన్సీకి ముందు కాగడాలో ఘాటైన ఎడిటోరియల్స్ వుండేవి. ఇప్పుడొస్తున్న కాగడాలో మసాలా తక్కువ. కారణం ఏమిటి?

మీరే చెప్పారుగా ఎమర్జన్సీ జని! ముట్టయిన దాన్ని ముట్టుకో గలమా ఎంత ఆవేశమూ ఎంతకోరికా వుంటే మాత్రం!!

శ్రీమతి రేణుక—సికింద్రాబాద్

జనతా పార్టీ మీద మీ అభిప్రాయం?

దేశాన్ని క్రమశిక్షణతో నడపాలంటే ప్రజలు సుఖజీవితాన్ని సాగించాలంటే ఎమర్జన్సీ అవసరం అంది ఇందిర. నమ్మామా లేదా? అలాగే దేశం సుభిక్షంగా వుండాలన్నా ప్రాథమిక హక్కులతో మనిషి బ్రతకాలన్నా ప్రజాస్వామ్యం బ్రతకాలంటున్నాడు జయప్రకాష్. దీన్నిమాత్రం కాదనగలమా? నేను పక్షపాతిని కాను ఏ ఒక్కరి పట్లా. జనతాపార్టీని సమర్థిస్తాను!!

శోభన్‌బాబు రానురాను థర్డుక్లాస్ హీరో అయిపోతున్నాడు. ఎందుకిలా వెనకబడిపోతున్నట్టు? ఎందుకిన్ని చిత్రాలు ఫ్లాప్ అయిపోతున్నట్టు?

కృష్ణకుమారి ఓ పెద్ద వెలుగు వెలిగిందా నాడు. లేనిపోని ప్రేమాయణాలెన్నో సాగించింది ప్రొఫెషన్ మీద కాన్‌సెన్‌ట్రేషన్ లేకుండా. పడిపోయింది! శోభన్‌బాబు సంగతి నాకు సరిగ్గా తెలియదు! ఆయనే ఆలోచించుకోవాలి!

ఎస్. శ్రీనివాసరావు—విశాఖ

పూర్వీకులు ఏర్పరచిన కుల వ్యవస్థపై మీ అభిప్రాయం?

కులవ్యవస్థలు ఆయా కాలాల్లో అప్పుడప్పుడు కొన్నికొన్ని వ్యవస్థలు సృష్టించాయి ఆయాకాలమాన ప్రయోజనాల్ని ఆశించి. వశిష్టుడు అరుంధతిని పెళ్ళాడ లేదూ? రామారావుగారు కర్ణలో చెప్పిందే నిజమైతే కర్ణుడు (క్షత్రియుడు)ఎరకలదాన్ని (ఏకలవ్యుడి చెల్లెల్ని) పెళ్ళాడలేదూ! కులవ్యవస్థను



నటిగానేకాదు ముఖంలోకూడా కావలసినన్ని పోలికలు కనిపిస్తాయి సావిత్రికీ వాణిశ్రీకీ. నవ్వినప్పుడు ఆ చివర్నుంచి యీచివరకు సాగే నోరు ముడుచుకున్నప్పుడు చీన్మిరపకాయంతగా మారిపోతుంది. శృంగారంలోకూడా యిలాగేవుంటుంది కొందరాడవాళ్ళతంతు! ఇంత చిన్నదనుకున్నచోట ఎంతో పెద్దదుండచ్చు. అంతపెద్దదా అని భయపడ్డచోట చీమదూరే ఎడంకూడా లేకపోవచ్చు. 'రాజాకోరిన రోజా'లో చూడవచ్చు యీ వాణిశ్రీని!

కూకటి వేళ్ళతో పెల్లగించి పారెయ్యవలసిందే—రాగా పోగా వెనుకబడ్డ వాళ్ళకి ముందుకురాగల భావాలూ భాషా నడవడికా శుచీ శుభ్రతా యివి నేర్పాలిముందుగా! అవేవీలేకుండామురుగ్గుంటా మెరుపు బంగారం ఒకటేనంటే అంత తొందరగా కావు!!

జీవితం క్షణికమని తెలిసికూడా పదిమందికి సాయపడడు మనిషి. ఎందుచేత?

సాయంపొందిన వాళ్ళకి విశ్వాసం నశించిన కలికాలం గనుక!

నేటి యువతీ యువకుల ప్రేమలపై మీ అభిప్రాయం?

విడదియ్యరానివిగా విడదీస్తే ప్రేమికులే అంతరించేవిగా వుండేవి పూర్వకాలపు ప్రేమలు. నాలుగుసార్లు నిరోధ్ లాగిపారేసిన తర్వాత నిలబడ్డం లేదిప్పటి ప్రేమలు! వెరైటీని ఆశించడం సర్వసహజం గనుక వేరే పెళ్ళిళ్ళకు సిద్ధపడిపోతున్నారు! నిరోధ్ లేకుండా కలిసే కలయికలు తగ్గిపోతున్న యీ రోజుల్లో కనిపిస్తు ప్రేమల్ని నమ్మలేను నేను!

యర్రమిల్లి నరసింహం—విశాఖ

ఇంట్లో పనిచేస్తున్న పిల్ల "పెద్దమనిషి" అయిందనగానే దాన్ని పీకిపారేసి ఓ ముసలిపీనుగను పెట్టింది నా భార్య నాకు భయపడి! మాయిద్దర్లో ఎవరు తెలివైన వాళ్ళంటారు?

మీరే శుద్ధ తెలివి తక్కువ వాళ్ళు. వయస్సులో వున్న పనివాళ్ళని అభిమానిస్తూ ఆదరిస్తూనే ఏమీ తెలియనట్టు అసహ్యించుకుంటూ చీదరించుకుంటూ వుండాలి మీ భార్యముందు! మీకా నటన చేతగానప్పుడు మీ భార్య తప్పులేదు! అది ఆమె తెలివీ కాదు!!

పెమ్మరాజు రామకృష్ణ — ఉండి

ఈతరం మనిషిలో అమ్మ సంపాదించే డబ్బులతో చదువుకున్న నిరుద్యోగి శోభన్ బాబుకు, లక్షధికారి లక్ష్మిని పట్టకముందు పది జతల కాస్ట్లీ బట్టలూ హైహీల్స్ బూట్లూ పాలిష్టర్ "టై" లూ ఎవరిచ్చినట్టు?

ఆ అమ్మే యిచ్చుండాలి. కలకత్తాలో ఒక టైలర్ని పట్టుకుంటే ఇన్‌కమ్ టాక్స్‌వాళ్ళకి రెండు లక్షలూ రెండు పెద్ద బంగళాలూ దొరికాయి. టైలర్‌గా ఎలా సంపాదించాడంటే ఏం చెప్పగలం? అంజలీదేవి మనకు సంగీతం ట్యూటర్‌గా మాత్రమే కనిపించింది. మీరు చెప్పినవన్నీ కొడుక్కి కొనలేని ఆడదని ఎందుకనుకోవాలి!

నకుల సహ దేవులకు శల్యుడుమామ.కౌరవులమామశకుని. పాండవులూ కౌరవులూ

ఎడిటర్స్ మెయిల్

అన్నదమ్ములు కాబట్టి ఆ యిద్దరూ అన్నదమ్ములు కావాలి. "కర్ణ"లో శకుని శల్యుణ్ణి మామా అని సంబోధిస్తాదేమిటి?

తెలివైన వాణ్ణి గురూ అంటాం, లిటి గెంటుని మామా అంటాం. శకుని శల్యుణ్ణి మామా అని పిల్చాడంటే అతడి కంటె ఘనుడు అన్నట్టేకదా లెక్క! పరాయి కుర్రాడికి బిడ్డనందిస్తూ "మామయ్య దగ్గరకు వెళ్ళు" అని పడుచుపిల్ల చెప్పే దాంట్లో ఎంత "అన్న"గారుంటారో అంతే వున్నాడు ఆ మామలో కూడా! భాషవేరూ భావం వేరూ అయినప్పుడు ద్వంద్వార్థాల ప్రభావం పెరుగుతుంది!!

ఎల్. చంద్రమౌళి—విశాఖ

జమునకు కోతులంటే భయమట! మరి మీ మంజులకు?

మా మంజులకు చూపించాను మీ ప్రశ్న. నవ్వుకుంది. జమునకే కాదు. నాకే కాదు, మరీ అంత పెద్దతోక అంతగా పైకెత్తి కనిపిస్తే మొదట్లో భయంగానే వుంటుందిమరి అంది! జమున తోకను చూసి భయపడుతుందా మూతినిచూసి భయపడుతుందా అన్నది మనకు తెలియదు!

చిన్నప్పుడో కోతి జమునను తొడ పట్టుకుని కండ వూడొచ్చేలా కొరికిందట! అక్కడే ఎందుకు కొరికి వుంటుందంటారు?

సాధారణంగా ఆడదాని అవయవాల్లో తొడ అనేది పులిహోరలో జీడిపప్పులాటిది. వెతికి వెతికి కొరకాల్సిందే దాన్ని కోతైనా మనిషైనా! ఇంతకీ జమున "తొడ" అనే మాట వాడిందా? నేను నమ్మను! కోతి అంటే ఎంత భయమో "తొడ""గిడ" అనేవాళ్ళని చూసినా అంతే భయం ఆమెకు! నాకు తెలుసు! సభ్యతలో సాటిలేని మనిషి!

మీ మంజుల తొడ కొరికిందా ఎప్పుడైనా కోతి!

"ఛీ కోతీ" అంటూ వుంటుంది అప్పుడప్పుడు నన్ను, కిందకొరికి పైకి సాగిపోతుంటే!

లక్ష్మి మహానటి అని "ఈతరంమనిషి"లో మరోసారి నిరూపించుకుంది. తెలుగులో అంతగా డిమాండ్ రాకపోవడానికి కారణం?

ఓ మాదిరి నటి అయి ఓ మాదిరి అంగాంగాలు వుండి బిరుదులు కొనుక్కున్నంత వరకూ అభిమానిస్తుంది పరిశ్రమ! నిజంగా మహానటి అయితే భరించలేరు తెలుగు నిర్మాతలు!



పసుపంత ఒళ్ళున్న పడుచుపిల్ల పెటపెటలాడుతూ చెప్పిన సమయానికి టాక్సీదిగి చక్కా రావడంలోనే వుండదు మజా. ఎత్తులమీద నిలబడలేక పక్కకు తప్పుకునే వాలుజడలో అన్నన్ని మల్లెపువ్వులు కుక్కుకుని చిరునవ్వుతో చరచరా రావడంలో చెప్పెయ్యవచ్చు "రమ్మంటే వచ్చినపిల్లేకాదు కాంక్షగలపిల్ల" అనికూడా. పెద్దలైటు తీసెయ్యడానికీ డిమ్ములైటు వేసెయ్యడానికీ మధ్య నడిచే తదంగమే తదంగం యీలాటి విశృంఖలంగా ఎదిగిన ఎత్తుపల్లాలమధ్య! నందినీ క్రియేన్స్‌వారి 'రాగాలు — అనురాగాలు' చిత్రంలో చూడచ్చు ప్రేక్షకులు యిప్పటికీ పల్చబడని పద్మిని పెద్దపెద్ద సొగసుల్ని!

బెల్‌బాటంలూ మినీస్కర్టులూ వేసుకున్నా చలనం కలిగించలేకపోయింది జయప్రద ఈతరంమనిషిలో. కారణం?

ఆడుస్తులకు లావులావు సరుకు'కావాలి. ములక్కాడల మీద రాణించవవి. అందుకేగా నారివ్వాలో సజెస్ట్‌చేశాను ఆడుస్తులు ఆమెకు బాగుండవని! వింటే మంచిదే—వినకపోతే మనమేంచేస్తాం రాబోయే సీతారామవనవాసం కూడా గోవిందకొట్టడం తప్ప!!

సి. నారాయణరెడ్డికి పద్మశ్రీ యివ్వడం పై మీ అభిప్రాయం?

పోయిన గౌరవం "పద్మశ్రీ" అన్న దానికి యిప్పుడేర్పడింది. నిజమైన సరస్వతిని గౌరవించింది ప్రభుత్వం. ఒక సంచికలో ఒక ప్రశ్నకు జవాబుగా ఓ పాట రాసిన కవిని "హైదరాబాద్ కవి" అన్నాను నేను. దానర్థం మీకు తెలుసు. ఆలోచిస్తే శ్లేషతెలిపిన నారాయణరెడ్డిగారికీ తెలుసు. "హైదరాబాద్ కవి" అంటే తననేఅన్నానను కున్నారట శ్రీరెడ్డి! అంతఅయోగ్యుణ్ణి కానునేను, కాగా మద్రాసులో ఆయనకు జరిగిన సన్మానానికి నాకు ఆహ్వానంలేదు!!

యర్రమిల్లి నరసింహం—విశాఖ

కష్టపడి సంపాదిస్తున్నాను. తిండి తింటున్నాను. ఆడదొకతె వుండగనుకా అవసరం గనుకా అనుభవిస్తున్నాను. అలసి సొలసి నిద్రపోతున్నాను. ఇంతేనా జీవితం అంటే! ఇంకేమీ లేదా?

పొలిటిక్స్ నేర్చుకోవడం, పదవుల్లోకి పోవడం, ఫ్రాడ్ చెయ్యడం యివేగా మిగిలాయి వాటితర్వాత ఏదైనా కావాలనుకుంటే? అవి మనకొద్దు! కష్టపడి బాగా సంపాదించండి. హాయిగా మరింత తినండి. తిన్నందుకూ సంపాదిస్తున్నందుకూ—మరొకళ్ళని బాగాతిననిచ్చి నడుంవిరిగేలా బలంచూపించండి. ఇంతకుమించి సాధించగలిగేది ప్రస్తుత దేశ కాల మాన పరిస్థితుల్లో ఏదీలేదు. వుండదు!!

నాకు సరైన శారీరకజ్ఞానం రానికాలంలో ఓ అమ్మాయి నాకు ఏవేవో నేర్పింది. నాకర్థంకాలేదు. కాని ఆమె చెప్పినట్టు వినడానికి ప్రయత్నించాను. ఇరవై ఏళ్ళతర్వాత యిప్పుడామె నాకు తటస్థపడితే ఎలాఫీలవుతుంది?

మీకేదో వుందనుకుని అప్పుడామె ట్రైచేసివుంటుంది వేరే మార్గం లేక! ఇరవై ఏళ్ళు దాటిపోయిన యిప్పుడు ఆమెకు మనవళ్ళూ మనవరాళ్ళూ కూడా పుట్టేసివుండవచ్చు. తటస్థపడితే "పెళ్ళయిందా?" అని ప్రశ్నిస్తుంది మొదట. తర్వాత అడుగుతుంది "పిల్లలేమైనా కలిగారా?!" అని! ఆ సైకాలజీ అంతే. ఉన్నారని మీరు చెప్పినా ఆమె నమ్మకపోవచ్చు — కంగారు పడకండి! అది అంతే!

శీలం శీలం అంటూ వుంటారు పెద్దలు. శీలం అంటే ఏమిటసలు? శీలానికి మీ నిర్వచనం ఏమిటి?

మీవల్ల మరొకరు నష్టపోకుండా బ్రతగ్గలగడం శీలం. మీవల్ల మరొకళ్ళు బాధపడకుండా బ్రతగ్గలగడం శీలం. ఎన్నోజాగ్రత్తలు తీసుకోవాలి 'శీలాన్ని' కాపాడుకుందుకు! ఎంతో జాగ్రత్తగా వుండాలి శీలాన్ని నిలబెట్టుకుందుకు. ఏ ఒకరికీ బాధ కలక్కూడదు. అందరూ సంతోషంగా బ్రతికెయ్యాలి. అంతకుమించిన శీలం కనబడదునాకు!

మీ మనస్సులో విరక్తి అన్నభావం ప్రవేశించినప్పుడు మీరేంచేస్తారు?

ప్రభావతీప్రద్యుమ్నమో, శశాంక విజయమో, పెద్దనగారి మనుచరిత్ర సగంవరకో, సుమతీశతకమో ఓసారి చదివేస్తాను. "తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ" అన్నదానితో పఠనం ముగించి ఏదోఒకటి చేసేసి తప్పించుకుందుకు శతథా ముందే ప్లానువేసేసుకుని విరక్తిలోంచి రక్తిలోపడిపోతాను!

మూడేళ్ళక్రితం కులంపట్టింపునుకూడా ఒదిలేసి ఓ పిల్లను ప్రేమించి పెళ్ళాడేశాను. కాని నాకిప్పుడు పెళ్ళాంమీద ప్రేమా అభిమానం అలాగేవున్నా మరో తెల్లటి పిల్లకేసి చూపు పోతోంది. ఏంచెయ్యను? చేస్తే తప్పుకాదా? పెళ్ళాం భరిస్తుందా!?

ఏ పెళ్ళామూభరించదు. కాని కన్విన్స్ చెయ్యడం మీధర్మం. మరీ బాహాటంగా దొరికిపోయినప్పుడు "ఎన్ని పూవులన్ వాలదు తేటి—మగవాడను వానికి దోసమున్నదే .... ?" అన్న పద్యంగల ప్రబంధ భాగాన్ని మీఆవిడ ముందు పెట్టెయ్యండి. "ఎంత ప్రేమ పెళ్ళాంపట్ల వున్నా, పిల్లలపట్లవున్నా పరాయి ఆడపిల్లలు కనిపించినప్పుడు మగవాడి బ్రతుకు యింతే అని రాసేశాడు బ్రహ్మదేవుడు. నేనేంచెయ్యను" అని మీరూ ఓఏడుపు ఏడిచెయ్యండి! తప్పకుండా నమ్ముతుంది, ఇకముందు చెయ్యద్దు అలాటిపాడుపన్లు అంటుంది. ఒప్పేసుకోండి. మళ్ళీ చేసినప్పుడుకదా మళ్ళీ కథ చెప్పవలసింది! పెళ్ళాన్ని బోల్తా కొట్టించలేనివాడు వాడెందుకూ పనికిరాడు వంటచేసిపెట్టడానికితప్ప!!

నరేన్—కర్నూలు

కృష్ణ దేవదాసుతీసి అక్కినేనికి లైఫ్ యిచ్చాడు. యిప్పుడు కురుక్షేత్రం తీసి రామారావుకు లైఫ్ యిచ్చాడు. మీ

(తరువాయి 11 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

ఎ. ఎస్. ఎమ్—రాజమండ్రి

అమాయకంగా తనకు తెలియకుండా చేసే తప్పుకూ ఉద్దేశ పూర్వకంగా చేసేతప్పుకూ తేడా ఏమిటి? మొదటి దాన్ని క్షమించ వచ్చు అంటాను నేను. ఒప్పుకుంటారా?

ఒప్పుకుంటారా ఏమిటి— ఒప్పుకుంది కూడా ఒకావిడ. ఒప్పుకోవడమేకాదు తర్వాత అతప్పే కంటిన్యూ చెయ్యమంది కూడా! ఒక రోజున ఒక ఆర్టిస్టు ఇంటికి వెళ్ళాను ఫుల్ బాటిల్ ఒకటి పట్టుకుని ఆమె ఆహ్వానిస్తే. తల్లికి పరిచయం చేసింది వెళ్ళగానే. కూతురు జయలలితలాగా తల్లిజయలలిత తల్లి సంధ్యలాగా వున్నారు. హాఫ్ బాటిల్ ఖాళీ అయిపోయాక జరగవలసిందేదో జరిగిపోయింది. కన్ను మూసిన తర్వాత మరి కదలల్లేదు కథానాయకి.అవసరమనిపించి బాత్ రూముకు పోయివస్తూ ఏ గదో గుర్తులేక మరో గదిలోకి పోయాను. ఛీ ఛీ ఏమిటిది అంటూనే, కూతురు లేస్తే కొంప మునిగిపోతుందని తిడుతూనే అలా అలా లొంగి పోయిందా తల్లి! నిజానికి ఉద్దేశ పూర్వకంగా పోలేదు నేనా గదిలోకి. అప్పట్నుంచీ ఆకూతురు ఔట్ డోర్ షూటింగులకి ఎప్పుడు పోతుందా అన్నదే పెద్ద నిరీక్షణ మా యిద్దరికీ! అమాయకంగా అనుకోకుండా చేసిన తప్పు "అమ్మ" ప్రేమలోకి లాగేసింది నన్ను కొన్నాళ్ళు!!

ఒకామె ఉంది. చాలా చెడిపోయింది అని తెలుసు. జబ్బులుకూడా వుంటాయన్న నమ్మకం కూడా వుంది. కాని ఎందుకో విపరీతంగా ఆకర్షిస్తోంది ఆ విగ్రహం. కారణం ఏమిటంటారు?

మీరే చెప్పారుగా విగ్రహం అని. రంభ ఊర్వశి మేనకలు పతివ్రతలు కారు. తాతల దగ్గర్నుంచి మనవళ్ళ దాకా వాడేసినవాళ్ళే వాటి వరుసాకూడా లేకుండా. అంతంత చరిత్ర వుంది గనుక జబ్బులుకూడా వుంటాయనుకోవడం భ్రమ. ఎంత చరిత్ర వున్నా కొందరు కొందరు ఎంతో ఆరోగ్యంగానే వుంటారు. నిన్న మొన్న 'పెద్ద మనుషు' లయిన వాళ్ళ దగ్గరే వుంటుంది ఆ యిబ్బంది అక్కడక్కడ! సంకోచంపెట్టుకోకండి. ఏరోజుకేదిజరగాలో అదిజరుగుతుంది! కానిచ్చెయ్యండి. "ఇదినాదే యింకెవడికీచెందదు" అనుకున్న చోట ఒళ్ళంతా పాడు చేసుకున్నవాళ్లు ఎంతోమంది వున్నారు!

నల్లగా వుంటుంది. కళ్ళూ ఒళ్ళూ ఎంతో ఆకర్షిస్తాయి. కాస్త పళ్ళెత్తు. కాని ఆపెదవులెంతో సుధలు కురుస్తాయి. ఏమి వర్ణిస్తారండి శర్మగారూ ఓపిల్లను గురించి!



అమలాపురం కొల్లాపురి షో కేసులో మిఠాయి దుకాణంలా ఆకర్షిస్తాయి పరికిణీ ఓణీల్లో పరువంగా ఎదిగిన పసిడి సౌష్టవాలు. ఏదో ఒక దండ ఆ ఎత్తులమీద పారేసినప్పుడే పల్లాలకు ప్రాధాన్యత లభిస్తుంది. ఎత్తుపల్లాలతోపాటు ఏవేవో ఆలోచనలూ ఏదో ఏదో ఎవరో ఎవరో కావాలన్న కోరికాకూడా ఎదుగుతూనే వుంటాయి. ఫటాఫట్ జయలక్ష్మి యీతొలియౌవనపు సుందర సౌష్టవాల్ని ఎవరి కర్పించి ఎంతగా సుఖపడుతుందో "యీనాటి యీ బంధమేనాటిదో" చిత్రంలో తెలుస్తుంది!

నిజమేమరి! జమునలూ జయప్రదలూ ఎందుకూ యింపైన కనువిందైన తరుణ లావణ్యాల ముందు. ఇంతకీ ఏంజరిగింది? ఏదైనా జరిగిందా లేదా? ఆ శుభవార్త చెప్పరేమి?

అన్నీ "శుభ" లే తటస్థపడితే మనిషి మనిషి కాడు. దేవుడై పోతాడు. కృష్ణ భగవానుడై పోతాడు. అలాటివాళ్లు కొందరుదొరక్కుండానేవుండాలిఅన్నీఆస్వాదించేస్తే యింక రసపిపాసకు అవకాశమెక్కడుంటుంది? దొరకని కొన్నిటిని గురించి వూహించుకోవడంలోనే వుంటుంది ఆనందం. దొరికిపోతే మిగిలేది అలసటా నిద్రే!!

పోలీసు దాడులవల్ల మద్రాసు హోటల్స్‌లో వ్యభిచారం తగ్గిపోయిందటగా?

భూమ్మీద నీరు యింకిపోతే మేఘాల్లోకి చేరుతుంది. మేఘాలు భూమ్మీదకు ఒదిలేస్తాయి ఆతర్వాత. హోటల్సు లోంచి సొంత కొంపల్లోకి చేరి పోయింది యిప్పుడు ఆ తప్పు. మనిషి కోరికల సమ్మేళనం. మనుషుల్ని మృగాలుగా తయారు చెయ్యడంతప్ప యీ దాడులవల్లప్రయోజనం శూన్యం. హాయిగా కూర్చుందుకు లేవేటిరీ దొరక్కపోతే అవసరం ముంచుకొచ్చేస్తే చెడ్డీలోనే కూర్చుంటాడు మనిషి! అది గుర్తించనంతవరకూ చట్టం అనే దానికి అర్థం వుండదు!

విశ్వనాదం సత్యనారాయణ—జమ్మలమడుగు

జయసుధ మంజులలో మీకు ఎవరంటే యిష్టం?

జయసుధలో అహమో నిర్లక్ష్యమో "యిది" అని చెప్పలేను గాని ఏదో తొంగి చూస్తూ వుంటుంది. వాళ్ళమ్మగారికి నేనంటే ఎనలేనిగౌరవం. ఆగౌరవాన్నే నేను జయసుధపట్ల ప్రదర్శిస్తున్నాను. వస్తుతః తెలుగుది కాకపోయినా కనిపించేసరికి కిలకిలా నవ్వుతూముఖం యింత చేసుకుని కనిపిస్తుంది మంజుల. నటనే కావచ్చు, కాని ఆ వినయ విధేయతలకూ హుషారుకూ శాల్యూట్ చెయ్యచ్చు!!

ఆకుమీద ముల్లుపడ్డా ముల్లుమీద ఆకుపడ్డా ఆకుకే కదా ప్రమాదం! సామెతలో మార్పేదైనా వచ్చిందా?

ఎప్పుడో వచ్చేసింది. ఆకన్నది ఎంత చిరిగినా ఎంత చిందర వందరైపోయినా "ఆకు" కున్న విలువ యిప్పుడు ముల్లుకి లేదు. ముల్లును మూలపారేసి చిరిగిన ఆకును తన్నుకుపోతోందిప్పటి ఫిలింపరిశ్రమా సమాజమూ కూడా! ఎంత చిరిగితే అంత డిమాండిప్పుడు!!

వి. గౌరీశంకర్—జగిత్యాల

వాణిశ్రీ ఒక పత్రికలో తనకు కాబోయే భర్త "మొనగాడు" "పొగరుబోతు" అయి "సోగ్గాడు"లా వుండాలి అంది. దొరుకుతాడా ఆలాటి వాడు?

నాకు తెలిసినఒకస్నేహితుడు వున్నాడు. లక్షాధికారి. నిజంగామొనగాడు. సహజంగా పొగరుబోతు. సోగ్గాడన్నది ఆ చుట్టుపట్ల వూళ్ళన్నీ కూడా ఒప్పుకున్నాయి. సిగరెట్ తాగడు. ముందుముట్టడు. ఆడదంటే భయం.ఎప్పుడు మాట్లాడినా (పొరబాటున) కవిత గురించి మాట్లాడతాడే తప్ప (సిరిసిరిమువ్వచూసి) యింకెవర్నీ గురించీ ఎత్తడు. వాణిశ్రీకి నీలాటి మొగుడు కావాలిట అన్నాను సరదాగా. అంతే! —అంతలో వచ్చిన చాకలిపిల్లనోదాన్ని చూపించి (నాకూ బాగుంది) యిది చాలనా నాకు అన్నాడు అదోలా ముఖం పెట్టి! ప్రతి ఒకళ్ళకీ కోరికలుంటాయి రకరకాలుగా. తీరాలిగా? షావుకారుజానకి ఒకప్పుడు తన భర్తను కోరుకునే పెళ్ళాడింది. ఏంజరిగింది చివరికి? జానకే బాగుందిప్పటికీ!!

ఆర్. విఠల్‌రావు — సత్తెనపల్లి

కాగడా బిజినెస్ 'డాక్టర్' గారికి అప్పగించారు. ఆయన మీ నెత్తిని చేతులు పెడితే?

గుండెల్ని తాకి చూస్తాను మొదట ఎవర్నైనా. చేతులతో ఏంపని? గుండె మంచిదైనప్పుడూ మరింత దగరగా చేరగలిగినప్పుడూ చేతులు చెయ్యగలిగిందేదీ వుండదు. అదీగాక యీ యిరవై ఏళ్ళలో యీచేతులమీదుగా యాభై లక్షలు ఎగిరిపోయాయి. పది వేలకో పాతిక వేలకో ఆలోచిస్తామా యింక! పావలా నన్నడక్కుండా పాతిక లక్షలు నామీద పారేసి "నువ్వు నాకువాలి" అన్నదాన్ని కాదనగలడా మనిషి!!

హీరో హీరోయిన్లు కౌగలించుకున్నప్పుడు అవయవాలకు నిజంగా చలనం వస్తే?

కాస్త గట్టిగా నొక్కచ్చు. చెడ్డీ పాడు చేసుకోవచ్చు. అంత కంటె ఏంజరుగుతుందిట అంతమందిలో? మగతనాలూ ఆడతనాలూ అన్నవి మరచి పోయాకనో తీరిపోయాకనో జరిగే కౌగిలింతల్లోంచి "రసం" రాలదు!!

"రాజా" బాగుండలేదు. కాని ఆ సినిమా చూసినప్పట్నుంచీ నా స్నేహితుడి దృష్టంతా అపర్ణమీదా ఆమె సౌష్టవాలమీదే వుంది. అన్నం తినడంలేదు, నిద్రపోవడం లేదు. ఏం చెయ్యను?

ఏలూరు జిల్లాకోర్టు వెనుక వీధుల్లో

(తరువాయి 10 వ పేజీలో)



ఏ కోణం నుంచి చూసినా ఒళ్ళన్నది కనిపించకుండా ఆడదానిచేత తొమ్మిది గజాలచీర మోచేతులదాకా దళసరిజాకెట్టూ వేయించేవాడు పూర్వం మగవాడు. ఇది ఆడవాళ్ళ యుగం. మగవాళ్ళ స్వార్థాన్ని అర్థం చేసుకున్న తరం. ఎంతో కాలంగా ఏవేవి దాచిపెట్టారో వాటికున్న అసలు డిమాండ్ 'యింత' అన్నదర్థమైపోయింది వాళ్ళకు. నున్నగా నిగనిగా ఎదిగిన బాహుమూలాలు బలంగాఎదిగిన కాళ్ళ మొదళ్ళకంటె బాగా అమ్ముడుపోతాయన్న రహస్యం కూడా గుర్తించేశారు. ఈ నాటి ప్రేక్షకులు బాహుమూలాల కెంత విలువ యిచ్చారో 'మన్మథ లీలలు' తేల్చేసింది!!

ఫిలిం పత్రికల అగచాట్లు

నిర్మాతలు పెరుగుతున్న కొద్దీ నటీనటులకు గుర్తింపు నశిస్తుంది వాళ్ళ మీద. పదిమంది వచ్చి మీదపడేప్పుడు ఏ ఒకర్నో లెక్క చెయ్యవలసిన అవసరం ఏముంటుంది గనుక! అలాగే పత్రికలు పెరుగుతున్నకొద్దీ పరిశ్రమ మీద వాటి పలుకుబడి సన్నగిల్లుతుంది. నిర్మాణ సంస్థల్ని మించి పెరిగిపోయాయి యీమధ్య పత్రికలు. ఎన్ని సినిమా పత్రికలు పెరిగినా దిన పత్రికలకూ వాటి వారపత్రికలకూ యిస్తున్న విలువ వీటికి యివ్వరెవరూ. పైగా ప్రతి పత్రికకూ ఫొటోలు కావాలి. అందుకోసం ఫొటోగ్రాఫర్లు కావాలి. ఇంతమంది ఫొటోగ్రాఫర్లకూ విలేఖర్లకూ విలువ యిచ్చే తీరుబడిలేదు యీనాటి పరిశ్రమకూ తారలకూ! ఫిలిం పత్రికలు పరిశ్రమ అభ్యున్నతికి ఎంతగా సహకరిస్తున్నాయో ఎంతగా కృషి చేస్తున్నాయో సోదాహరణంగా వివరిస్తూ, పరిశ్రమ చూపిస్తున్న ఉదాసీనవైఖరికీ నిర్లక్ష్యానికీ ప్రగాఢ విచారాన్ని వెల్లడించింది యీ మధ్య "వెండితెర" వారపత్రిక. ఈపత్రిక విచారంతో వివరణలతో కాగడా హృదయపూర్వకంగా ఏకీభవిస్తుంది. అయితే "మంది" ఎక్కువైతే మజ్జిగ పల్చన కాక తప్పదన్న సత్యాన్నికూడా పత్రికలు గమనించాలి. నిర్మాతలు తమ తమ చిత్రాల్ని ప్రజలమీద ఆధారపడి తీస్తారు. లాభాలు వస్తే తింటారు, నష్టాలు వస్తే గాల్లో కలిసి పోతారు. పత్రికలు కూడా కేవలం ప్రజలమీదనే ఆధారపడి బ్రతకడం అలవర్చుకుంటే నిర్మాతల దయాదాక్షిణ్యాలకు అర్రులు చాచవలసిన పనివుండదు. ఈ పరిశ్రమకు చెందిన అనేకానేకులకు విశ్వాసం అన్నది ఎంతగా వుంటుందో గత రెండు శతాబ్దాలుగా చూస్తూనే వున్నాడు కాగడాశర్మ! దిన, వారపత్రికలు పరిశ్రమ మీదనే బ్రతికేస్తున్నాయి పరిశ్రమకు కించిత్తు ప్రయోజనం కూడా అందివ్వకుండా. పరిశ్రమనునమ్ముకుని దాని అభ్యున్నతిని కాంక్షిస్తూ బ్రతికే పత్రికలకు "విచారాలు" తప్పవు! ఈసత్యం గ్రహిస్తే తెలుగు పత్రికలు ఎంత సంఘటితంగా సామూహికంగా వ్యవహరించవలసి వుంటుందో అది కూడా ఆలోచించుకోవలసి వుంటుంది.

కాగడాకు ఫిలింఫేర్ నారాయణ్ టెలిఫోన్!

ప్రముఖ బొంబాయి ఫిలిం పత్రిక "ఫిలింఫేర్" ప్రతినిధి కాగడాశర్మకు ఫోన్ చేశాడు ఫిబ్రవరి ఇరవైన. చాలా బాధపడుతూ ఆముందురోజు జరిగినకథ ఒకటి చెప్పాడు. ఈనాటి తారలు ఏపరిస్థితులకు దిగజారిపోయినదీ నారాయణ్ చెప్పిన కథనం వింటేఅర్థమౌతుంది పాఠకులకూ సోదరపాత్రికేయులకూ.

ఫిలింఫేర్‌కు ఫొటోలు తీసుకోవాలి అని అడిగాడట నారాయణ్ కొత్తతార దీపని. మొత్తంమీద రేపు రేపు అని వాయిదాలు వేసివేసి ఫిబ్రవరి 19న ఒక పూట టైమ్ యిచ్చిందట. హైర్‌డ్రెస్సర్నీ మేకప్‌మేన్‌నీ ఫిలింఫేర్ పత్రిక ఖర్చుతోనే ఏర్పాటు చేశారు. ప్రముఖ ఫొటోగ్రాఫరు ధిరాజ్‌చౌడా ఫొటోలు తియ్యడానికి వచ్చాడు. ఓపెద్ద హోటల్లో యీ తదంగం ఏర్పాటు చెయ్యబడింది. ఫొటోలు తియ్యడానికి అటూ యిటూగా దీపతల్లి "మాకు నాన్ వెజిటేరియన్ ఫుడ్ కావాలి" అని అడిగిందిట. అరేంజ్ చేశాడు నారాయణ్ ఆ మనస్తత్వానికి మనస్సులో కించపడుతూనే. "నాన్ వెజిటేరియన్ ఫుడ్" రావడానికిముందు "మందు" కూడా కావాలందట తార తల్లి! "ఇదిప్రొహిబిషన్ ఏరియా, అందునా మా దగ్గర పర్మిట్లు లేవు" అని ఎంత చెప్పినా అర్థం చేసుకోలేదట ఆవిడ! ఎలాగో వచ్చిందట మందు మందు కొట్టి నాన్ వెజిటేరియన్ ఫుడ్ బాగాతిని రెండు తేణుపులు త్రేన్చింది తల్లి. మొత్తం 20 ఫొటోలు తీసుకున్నతర్వాత ఒక్కొక్క ఫొటోకి వంద రూపాయల చొప్పున యిరవై ఫొటోలకీ రెండువేలు యిమ్మందట ఆ మహాతల్లి! మేకప్‌మేన్‌కీ హైర్‌డ్రెస్సర్‌కీ మరో రెండువందలు!

"మీ ఫొటోలు మీ పబ్లిసిటీకే ఉపకరిస్తాయి తప్పితే అంత డబ్బిచ్చి ఫొటోలు తీసుకోవాల్సిన ఖర్మ మాకేమిటి?"—అన్నారట నారాయణా ధిరాజ్ చౌడా. "మీ వ్యాపారంకోసం మీరుమాఫొటోలుతీసుకుంటున్నారుతప్ప పబ్లిసిటీకోసం వెంపర్లాడవలసిన ఖర్మ మాకిప్పుడులేదు డబ్బిచ్చి తీరవలసిందే" అందట తార తల్లి! మొత్తంమీద వీళ్ళు డబ్బడుగు తారని పత్రిక వాళ్ళకి తెలియదు. వాళ్ళు యివ్వరని వీళ్ళు వూహించలేదు. అంతా మలయాళం మహామహిమ అయిపోయింది!!

ఫిలింఫేర్ విలేఖరి ఏర్పాటు చేసిన కార్లోనే యింటికిపోయి ఆ తార కారు కాంపౌండ్‌లో పెట్టించి గేటు లాక్‌చేసి డబ్బిచ్చి కారు పట్టుకు వెళ్ళమందట! అంతే సంగతులు! హా అని కూలిపోయారు నారాయణా ధిరాజ్‌చౌడా వార్తవిని! తర్వాత "పోలీస్‌కు రిపోర్టు చేస్తాం—అసలే నువ్వు తాగి వున్నావు" అన్నంతవరకూ వెళ్ళారట పాపం ఆ పాత్రికేయులు! పోలీసురిపోర్టూ తాగుడూ అన్నతర్వాత బయట పడిందట కారు!!

ఇదీ యీనాటి తారలకథ. ఏ సినిమాలో ఎంత బాగా చేసిందో బుజూ కానవసరంలేదు. భాష అక్కర్లేదు. మన భాషదే కావాలన్నది అసలే అక్కర్లేదు. కొత్తగా ఎవతె వచ్చినాసరే ఎగబడిపోతోంది పరిశ్రమ! భానుమతి వంటి ప్రముఖ తారలను లేని అహమూ అమానుషత్వమూ వచ్చేస్తేతప్పేముంది వీళ్ళకు అర్థంటుగా? కలర్ పత్రికల సంపాదకుల్లారా ప్రతినిధుల్లారా పారాహుషార్!!

ఏది చిన్నపిక్చరు? ఏది పెద్దపిక్చరు!

ఈమధ్య రెండో తరానికి చెందిన ఒక టాప్ హీరో దగ్గరకు వెళ్ళి తన చిత్రంలో నటించమని అడిగాడు ఓ ప్రముఖ నిర్మాత. కాళీలేకపోతే తనకు కాళీలేదని చెప్పొచ్చు ఆహీరో, కాని అలా చెప్పలేదు. "ప్రస్తుతానికి మరెవరైనా వేసుకుని ఓ చిన్నపిక్చరు తీసుకోండి. తర్వాత చిత్రంలో నేను చేసిపెడతాను" అన్నాడు మరింతగా పోజుపెట్టి. నిర్మాతకు కడుపులో మండిపోయింది. పైకి కక్కలేడు, ఎంత కక్కలేక పోయినా అనేశాడు "ప్రస్తుతం చిన్న పిక్చరు తీసుకుందుకే నీ దగ్గరకు వచ్చాను.ఆతర్వాత పెద్ద పిక్చరుకు మరో చిన్నహీరోకాల్‌షీట్లు యిస్తాడు" అని!!

ప్రేక్షకులకు పట్టుపంచెలు!

"నేను సినిమా చాలా పవిత్రంగా తీశాను....." అన్నాడు సగర్వంగా యీమధ్య ఓనిర్మాత కాగడాశర్మతో.కాగడాశర్మ నిజంగా చాలా సంతోషించాడు. నిజంగా సినిమాలన్నవి పవిత్రంగా తియ్యగల వ్యక్తేఆయన! కాని ఓ సందేహంకూడా వచ్చింది కాగడాశర్మకి. "పవిత్రంగాతీశారు. పవిత్రంగా రిలీజ్ చేసుకోండి. కాని మడిబట్ట కట్టుకునో తడిబట్టకట్టుకునో సినిమాలు చూసే అలవాటు లేదు నాకు"అన్నాడు! పవిత్రమైన సినిమాల్ని పవిత్రంగా చూడాలనుకున్నాడు పట్టుపంచెలు(ప్రేక్షకులకు)సప్లెయ్ చెయ్యవలసిన బాధ్యతనుకూడా నిర్మాతలు తీసుకోవాలి!!

తారల జీవితగాధలు: అనిత చెప్పిన అసలు విషయం

"నన్నొకప్పుడు ఓకోతి తొడపట్టుకుని కొరికేసింది" — ఓతారచెప్పిన ఉదంతం!

"ఒకప్పుడొక రాజకుమారుడు నా చుట్టూ తెగ వెంపర్లాడుతూ తిరిగాడు"—మరో తారకథ!

"అతగాడు నన్నెంతో మోసం చేశాడు. నాయౌవ్వనం కొల్లగొట్టి నడిబజార్లో వదిలేశాడు"— ఇంకోతార పెట్టిన అదోరకం గోల!

"మిల్టరీవాళ్ళకి ఆడదికనిపిస్తే ఒదిలిపెట్టరని వదంతి. కాని జాగ్రత్తగా తీసుకెళ్ళిజాగ్రత్తగా మళ్ళీ నాకేంపుకిచేర్చారు" అనగనగా యింకో తార వెల్లడించిన పరమ సత్యం!

యిలా వచ్చేస్తున్నాయి వార్తలన్నవి తెలుగు పత్రికల్లో పుంఖాను పుంఖాలుగా యిటీవల!

పాఠకులు రాస్తున్నారు కాగడాకు— కోతులు తప్పితే మనుషులు తొడలు కొరకలేరా అని—
రాజకుమారుల్లు తప్పితే సామాన్యుల్లో వుండే అందగాళ్ళక్కర్లేదా వీళ్ళకి అని —
యౌవనంఅన్నది ఓతారకి వుండాలేగాని ఏ ఒక్కడో కొల్లగొట్టేసి మూణ్ణెల్లు వాడేసుకుంటే మురుగు పోయిందేమిటది—
మిల్టరీవాళ్ళ సంస్కారాన్ని రుచిమరిగిన పిల్ల మరి మనలాటి సామాన్యుల్ని మనుషులుగా పరిగణిస్తుందా అని —

అదీనిజమేమరి! కథలుచెప్పినప్పుడు సందేహాలు కూడా సహజం!

ఈమధ్య రైల్లో ట్రావెల్ చేస్తుండగా ఓపిల్లకళ్ళనీళ్ళు పెట్టుకుంది కాగడాశర్మ దగ్గర. ఎవరో కాదు ఆపిల్ల, అనిత!

ఒకపత్రికలోఆమె తనయౌవనాన్ని ఎవడో కొల్లగొట్టేసినట్టు బాధపడుతూ ఒకప్రకటన యిచ్చినట్టు పడిందట. ఆ బాధ చదవగా—కొందరు చెప్పగావిన్న కాగడాశర్మ "బాధపడకు" అని ఓదార్చాడు అనితను.

"నాఖర్మ! నేను చెప్పడమేమిటండీ! అసలా విలేఖరి ఎవడో నాకుతెలియదు. నేనుచెప్పనూలేదు. శుద్ధ అభూతకల్పన." అంటూ బాధపడింది మరోసారి అనిత! ఏ బాధ నిజం అన్నది ఎవరికితెలుసు!?



మరీ పెంచేసుకుంటోంది ఒళ్ళు, పూర్వం అంత అందంగా లేదిప్పుడు జయసుధ అన్నారీమధ్య పరిశ్రమకు చెందిన ఓ పెద్దాయన. పెరగవలసినచోట ఏది ఎంతెంతగా పెరిగితే ఎదిగితే అసలకు పదింతలుగా ఆకర్షిస్తుంది ఆ యౌవనం అన్నాడు కాగడాశర్మ సుధను సమర్థిస్తూ. "ఒరేయ్! బుద్ధితక్కువ నువ్వంతా అన్నాను — యీకాలపు ఆడపిల్లల అందాల్ని గురించి మాట్లాడే అధికారం నిజంగా నాకు లేదురా" అన్నారాయన! ఒత్తులు యింతగా ఎదక్కపోయినా చెక్కిళ్ళు అంతంతగా పెరక్కపోయినా నిజానికర్థమే లేదు "జయసుధ" అన్నమాటకు! డి. వి. ఎస్. వారి రసాత్మక రమణీయ చిత్రం "జీవితనౌక"లో చూడచ్చు ప్రేక్షకులు ఏపుగా ఎదిగిన యీసురుచిర సుందరప్రకృతిని!



మగవాడు నేర్పడానికి ప్రైవేస్తున్నాననుకుంటాడు. ఆడది నేర్చుకుంటున్నట్టు నటిస్తూనే వుంటుంది. తొలిసారేకాదు యాభైయ్యోసారి కూడా యింతగొప్పగానూ నటించగలదు ఆడది అమాయకంగా. తను నేర్చుకోబోయేదేమిటో అతగాడి చెయ్యి అక్కడ పడ్డప్పుడే అర్థమైపోయివుంటుంది జయప్రదకు. కాస్త సిగ్గుగానే కావచ్చు "నాకు తెలుసులే యీతర్వాత" అన్నట్టు పెట్టింది చూపు! శోభన్‌బాబు ఎంత నేర్పగలడో జయప్రదకు అంతకు ముందే ఎంత తెలిసుంటుందో డి. వి. ఎస్. వారి కమనీయ కళాత్మకచిత్రం 'జీవితనౌక' చూస్తే తెలుస్తుంది మనకు!!

కలంబలంగల జర్నలిస్టులు అక్కినేని అక్కున్సు!

అక్కినేనికి వస్తుతః విమర్శ అంటే పడదు, నేను విమర్శల్నే లైక్ చేస్తాను అంటూ వుంటాడు అప్పుడప్పుడు. విమర్శలంటే లైక్ చెయ్యనంత మాత్రం చేత విమర్శకుల మీద విరుచుకు పడడు. అదొక్కటే ఆయనలోని సుగుణం. తన యింటికొచ్చే తెలుగు పేపర్లూ తనచేతికిచ్చి ఫొటోలు తీయించుకోబడే తెలుగు పత్రికలూ మాత్రమే చదువుతాడాయన. అవైనా కొన్నే. కాని జనరల్‌గా పత్రికల మీద అభిప్రాయాలిచ్చేస్తూ వుంటాడాయన "ఉదాత్తంగా" వుండాలనో "ప్రయోజనకరంగా"పనికి రావాలనో! ఈమధ్య ఓ పత్రికను ఆశీర్వదిస్తూ మళ్ళీ అదే పాతపాటపాడారాయన "యీపత్రికైనా బాగుండాలని"! యువతరం క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సుడిగుండాలు తీశాడాయన. ఆర్థికంగా కలిసి రాకపోయేసరికి ప్లేటు ఫిరాయించి సైపూన్ జర్కులూ గంతులూ నగ్నస్నానాలూ నేర్చుకోక తప్పలేదు. పత్రికలు వేటిబాణీలో అవి నడుస్తాయి. అన్ని పత్రికలూ కట్ట కట్టుకుని యే ఒకణ్ణో పొగిడెయ్యమంటే అది సాధ్యపడే పనికాదు. ఆంధ్ర పత్రిక సినీ సెక్షన్స్‌లో వచ్చే ఉదాత్తమైన జర్నలిజం అందరి జర్నలిష్టులకూ చేతకాదు. కాని నాగేశ్వరరావుగారూ రచయితను మెచ్చుకోవచ్చు. నాలుగు కంపెనీలకు చెందిన పబ్లిసిటీలు యిప్పించవచ్చు. ఇంకేమైనా ఆర్థికంగా కలిసొచ్చే ఉపకారాలు చెయ్యొచ్చు."కలం బలం"గల జర్నలిస్టులని ఆయన ఎవర్ని గురించి సదా ఉలికిపడతాడో వాళ్ళందరికీ చేతకాదా జర్నలిజం. కొన్ని కొన్ని తెలివి తేటలు కొందరి కొందరికే వుంటాయి. ఇతర భాషల్లో వచ్చే అనేకానేక పత్రికలు చదవగలిగితే ఆయనకు తెలుగు పత్రికల్లో ఎన్నెన్ని ఉత్తమ పత్రికలున్నాయో కనువిప్పు కలుగుతుంది!

రోజారమణి సెక్సు భరించలేక పోయారట!

తన డబ్బు తనకు వచ్చినా యింకా రానున్నా రంభ ఊర్వశి మేనక ఫెయిల్యూర్ చిత్రమే నని అన్నారు శ్రీ వాపినీడు కాగడాశర్మతో మాట్లాడుతూ. తన చిత్రం ఫెయిలయిన ఏనిర్మాతా యింత బాహాటంగా ఆ సత్యాన్ని ఒప్పుకోలేదు ఒక్క జర్నలిష్టయితే తప్ప. యౌవనం కాటేసింది చిత్రం రిజల్టు కూడా యింతేనన్నారు. మన్మథలీలలు డబ్బింగ్ చిత్రాని కొచ్చినంత ప్రోత్సాహం యీ స్ట్రెయిట్ చిత్రాలకు రాలేదన్నారు.మన్మథలీలలు చూసి సీతాకళ్యాణాన్ని తిప్పి కొట్టారు ప్రేక్షకులు. రంభ ఊర్వశిమేనకను తిప్పికొట్టి అంతకంటె కాస్త బాగా చూస్తున్నారు "అత్తవారిల్లు" చిత్రాన్ని. ప్రేక్షకులకు రంభలూ ఊర్వశిలూ అక్కర్లేదు. "అత్తవారిల్లు" "కోడలి కన్నీళ్ళు" మాత్రమే కావాలి యిప్పటికీ అనుకుందుకు వీల్లేదు యీ ఫలితాల్నిబట్టి. రంభ ఊర్వశి మేనక చిత్రంలో బరి తెగించి బట్టలు విప్పిన సెక్సులేదు మన్మథలీలలులోవలె. అదే కారణమా ఆ చిత్రం ఫెయిల్యూర్‌కు అనుకుందుకుకూడా వీల్లేదు! ఎప్పుడూ 'పవిత్రమైన' పాత్రలకు అలవాటు పడ్డ రోజారమణి ఆ చిత్రంలో తెగ సాగిపోయింది "సెక్సు" తీగలు! భరించలేకపోయారట జనం. హలం ఆర్టిస్టుగా మెప్పించినా కథలో కడు చక్కని నేచురాలిటీవున్నా "ఆ కారణంగా ఎగిరిపోయింది ఆసినిమా"!

(తరువాయి 10వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

(7 వ పేజీ తరువాయి)

సుభద్ర అనే ఓ పిల్ల వుంది. పరికిణీ వేసి పావడా తగిలిస్తే రెండొందల మంది అపర్ణలు తూగుతారు ఆస్పొష్ట వాలముందు. అక్కడకు తీసుకుపోయి శిక్కించెయ్యండి ఆపైత్యం కాస్తా. యాభై రూపాయల మందుతో ఒదిలిపోతాయి అజీర్ణమూ అన్న విరక్తీ కూడా. సినిమాలు చూసి అవే అందాలు అనుకోవడం తగ్గించేసి ఓపికమేరకు దొరికినచోట కసరత్తు చాలా ముఖ్యం అని చెప్పెయ్యండి. ఏరిక్షా వాణ్ణడిగినా తీసుకుపోతాడక్కడికి. నేనూ యిలాగేఏడిచాను ఒకప్పుడు అపర్ణ గురించి. నిజానికి అపర్ణకంటె గిరిజారాణి బెటర్ అనికూడాచెప్పండి. గిరిజారాణి లాటిది కావలిస్తే పక్కనున్న తాడేపల్లిగూడెంలో దొరుకుంది. కాదంటే వేల్పూరులోనైనా! గ్యారంటీ!

పనిమనిషి పనిమనిషి అంటారు! అసహ్యం కలగదూ ఆపాడు పాచిపని వాసనకు?

ఎందుకు కలగాలి! శుభ్భరంగా సబ్బు రుద్దుకోమని స్నానం చేయించేసి, ఒళ్ళంతా పూసేసుకోమని ఓ ఉడికులోన్ బాటిల్ చేతికిచ్చేసి, పెళ్ళాం ఎలాగూ యింట్లో లేదు గనుక ఓచీర కట్టుకుందుకిచ్చేసి, ఆపైన సెంటు బాటిలొకటి మీదపోసేసి, పెళ్ళాం కోసం పూలపిల్ల తెచ్చియిచ్చేమామూలు మల్లె చెండొకటి దాని తల్లో కుక్కేసి చూడండి—పనిమనిషిలా కనిపిస్తుందా మీకు! బుర్ర లేకపోతేసరి!!

పి. హరిగోపాల్—విజయవాడ

మీరు తారల్ని గురించి ఏదేదో రాసేస్తారు. వాళ్ళుతిట్టరామిమ్మల్నిఅలారాస్తున్నందుకు?

తిడదామనే అనుకుంటారు కొందరు. కాని తిట్టలేరు. అది భయంకాదు. నా నిజాయితీ. "నువ్వెంతో అందంగా వున్నావు" అని నేనంటే "ఛీ! నేనందంగా వున్నానా?" అని యుద్ధానికొచ్చే అవివేకపు తారలు ఎవరూ లేరిక్కడ! "నాతొడలు బాగుండలేదా" అని ఎవత్తి అడగ్గలదు గనుక? నా ఎత్తులు బాగున్నాయని వర్ణిస్తావా చూడు నిన్నేం చేస్తానో? అని ఎవత్తి వీధిన పడగలదు గనుక? అసలు సిసలైన నారీడర్స్ తారలే!

ఒక సంచికలో మీఫోటో చూశాను పాతిక మందిలో. ఏమిటి మరీ పొట్టిగా వున్నారు?

నా ప్రక్కనున్న వాళ్ళు మరీపొడుగు! నేనేం చేసేది దానికి! ఆడదానికి కావలసిందీ మనిషి పొడుగు కాదు. అది మనస్సులో పెట్టుకోండి. పొట్టిపిల్ల ఎంత గట్టి పిండమో పట్టి మంచం విరగడంలోగదా తెలుస్తుంది? అలాగే పొట్టివాడుకూడా హనుమంతుడి వాలంలా ఎంతైనా పెంచగలడు శక్తిని!

కె. ఎస్. రావు—రాజోలు

నిజం చెప్పండి. మీ మంజుల కెన్నేళ్ళు?

ఆడదానికి వయస్సు కాదుముఖ్యం. అలాగే మంచి నవలకుకాని కావ్యానికి గాని పేజీలు కావు ముఖ్యం. ఎంత "రసా"న్ని రాల్చిందన్నది ముఖ్యం. రాల్చగలదన్నది ముఖ్యం. ఇరవై ఏళ్ళది "చాలింక" అనచ్చు పట్టుమని పది నిముషాలు జరక్కుండానే. నలభై ఏళ్ళది ఎగిరెగిరి పడచ్చు పైపైకి!!

సుశీల ఓ దర్శకుణ్ణి కొట్టింది అక్కినేని ఎదురుగా. మిమ్మల్ని ఎవత్తైనా కొట్టిందా ఎప్పుడైనా అలా?

మూడుసార్లు నేను కొట్టి కొట్టి పడిపోయిన తర్వాత ఆమె కంటూ యింకా ఓపికా కోరికా వుంటే ఎలాగూతప్పదు! చచ్చినట్టు కొట్టించుకోవాల్సిందే!!



యౌవనం స్ప్రింగ్‌కాట్‌లాంటిది. ఎంత గట్టిగా తొక్కితే అంతగానూ పైకి లేస్తూ వుంటుంది. అదుపూ ఆజ్ఞా పనికిరావు. నీతి నియమం సమాజం భయం అన్నీ వుంటాయి. గాని అప్పుడప్పుడు మనస్సునీ హుషార్నీ అవి అరికట్టి పారెయ్యలేవు. సుందర ప్రకృతిలా ఎగుడు దిగుడు నీతి నియమాల్ని అంతర్లీనం చేసేసుకోగలశక్తి వుంటుంది దానికి. విర్జన ప్రదేశంలో ఏకాంత ప్రశాంత వాతావరణంలో విజృంభించిందిక్కడ యౌవనం. ఆకర్షణ సహజం గనుక బెల్లానికి చీమలు చేరినట్టు ఎవడో చేరకపోడుసరసకు. చూద్దాం ఎవడొస్తాడో జయసుధ సరసకు డి. వి. ఎస్. వారి "జీవితనౌక"లో!!

నిప్పు రవ్వలు

(9వ పేజీ తరువాయి)

శ్రీ నారాయణరెడ్డికి సన్మానం చైన్ ఆఫ్ యీవెంట్స్!

ప్రఖ్యాత రచయిత శ్రీ సి. నారాయణరెడ్డికి ఆల్‌రెడీ వున్న డాక్టరేట్‌కు అదనంగా పద్మశ్రీ కూడా వచ్చింది. పుంభావ సరస్వతి నారాయణరెడ్డి ఆ ఎవార్డుకు శతధా అర్హుడు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని మద్రాసు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ వారు మద్రాసులో ఒక సన్మానం ఏర్పాటు చేశారు. ప్రముఖులు శ్రీ డి. వి. యస్ రాజు శ్రీపి. పుల్లయ్య శ్రీ గుమ్మడి వగైరాలు ప్రస్తుతించారు. ప్రశంసించారు. అపశ్రుతి అనకోకూడదుగాని శ్రీ పుల్లయ్యగారి పలుకులో ఒకధ్వని లాటిది ఏదో వినిపించింది సదస్యులకు. శ్రీ నారాయణరెడ్డిమీద పద్మశ్రీ వచ్చినతర్వాత మరింత బాధ్యత పడిందనీ యికముందు "లే....లే....లేపమంటావా.... లేవనంటావా...." వంటి పాటలు రాయరని ఆశిస్తాననీ అన్నారటఆయన! "నిజానికా పాట నారాయణరెడ్డి రాసిందికాదు, ఆత్రేయగారు రాసిందే, అదీనాకు తెలుసు, కాని ఉదాహరణకోపాట చెప్పాను అంతే"అన్నారట పుల్లయ్యగారు.పుల్లయ్యగారి ధ్వనికి ఆ తర్వాత మాట్లాడిన గుమ్మడిగారు తాళం వేశారు! శ్రీ నారాయణరెడ్డి అలాటి పాటలెప్పుడూ రాయలేదు అని సమర్థించారట కొందరు వక్తలు. మొత్తంమీద సన్మానంలో కాస్త "సంకోచం" ఏర్పడక పోలేదు! కాస్త బాధపడే వుంటారు శ్రీ నారాయణరెడ్డి!

ఇది జరిగిన నాలుగురోజులకు కాగడావచ్చింది, అందులో ఓపాఠకుడి ప్రశ్నా కాగడాశర్మ జవాబూవచ్చాయి. 'ఎంతగాచూసినా వింతగానేవుంది, కనులెంతమూసినా గిలిగింతగానేవుంది' అన్నచరణంమీద మీఅభిప్రాయం ఏమిటన్నది ఆప్రశ్న!

ఆపాట ఎవరురాశారో ఏచిత్రంలోదో కూడా పట్టించుకోకుండా జవాబిచ్చేశాడు కాస్త దురుసుగానే శర్మ. ఆడదాన్ని చూసినకొద్దీకసిపుడుతుంది. అలాగేమగాణ్ణి చూసినకొద్దీకోరికున్నఆడదానికీ పుడుతుంది. అంతేతప్ప"వింత"కుస్థానంలేదు. కనులెంతమూసినా గిలిగింతగానె వుంటుందా?గిలిగింతపుట్టాకనే మైకానికిచెందిన సిగ్గుతో కళ్ళుమూసుకుంటుందిగాని! కాగా యిది ప్రాసకోసం రాసినపాటగాని యువతీయువకుల శృంగారకాండకు తీర్చి దిద్దిన రూపంకాదు అన్నాడు కాగడాశర్మ తనజవాబులో.సరిగ్గాజవాబు యిది కాకపోవచ్చు. భావంయిదే. అంతకు ముందుజరిగిన సత్కారసభ—ఆ తర్వాత వెనువెంటనే యీకామెంటూ—బాధగానే వుంటుందిమరి! నారాయణరెడ్డి కేవలం సినిమా కవేకారు. ఓడిఒడబోసిన సాహితీ విశారదులు, అందులో డౌట్ ఏముంది? ఆయనరాసినపాట మననిర్వచనానికి వాస్తవానికీ అందుబాటులో లేదని మనం విమర్శించినప్పుడు అలా రాయడంలో ఆయన తాత్పర్యం ఏమిటో విశదీకరిస్తే సంతోషిస్తాం కదా? బాధపడిపోతూ ఎవరికో ఉత్తరాలు దేనికి! కాగడాశర్మ తనకేమైనా విరోధా!? ఎంతటి అభిమానమూ ఆత్మీయతా వున్నాయి తనకు శర్మంటే!?

ప్రవీణ ప్రణయకోపం రసవత్తరమైన జవాబు!

"అదేదో సినిమాలో నాపాత్రమీద మీరు ఏదో ఏదో అదోలా రాసేశారునేను బాగుండలేదని, నాకు కోపం వచ్చింది మీమీద" అంది ఎత్తు పల్లాలు పొంగిపొరలే సుమారెత్తుగల సౌష్టవాంగి ప్రవీణ తారసపడి కాగడాశర్మతో. "నువ్వెవరవో నాకు తెలియక ముందు నాకు ఎలాతోస్తే అలా రాశాను. అందులో, కారణమేదైనా కావచ్చుగాని నువ్వు నిజంగా బాగుండలేదు. ఇప్పుడు కళ్ళముందు నిలబడ్డావు. కమ్మగా కనిపిస్తున్నావు. కలకల్లాడిపోతున్నావు నిలువునిలువునా. నువ్వు అడుగు, నేనురాస్తాను ఎలారాయమంటే అలా ఇప్పుడునీమీద—ఎలా రాయాలనుంటే అలా రాయించుకో. రాయించుకోవడమే తరువాయి. యింక నీ యిష్టం" అన్నాడు కాగడాశర్మ! ఎప్పుడు రాయించుకుంటుందో ఎంతగా రాయించుకుంటుందో. ఏమోగాని రాయించుకుంటే రాయాలనే వుంది కాగడాశర్మకు!దేనికైనా అవకాశంకూడా రావాలిగా మరి!!

ఎడిటర్స్ మెయిల్

(6 వ పేజీ తరువాయి)

కామెంట్? నిజం కాదంటారా?

జాతి మారనంతవరకూ తరం మార నంతవరకూ ఊస్టుమారనంతవరకూ కృష్ణ చేస్తున్నది ప్రతీదీ వ్యర్థమే. అమూల్యమైన జీవితాన్ని అనవసరంగా ధారపోస్తున్నాడు వృద్ధ వీరులకు. ఒప్పుకుంటాను. అందుకే అన్నాను శివాజీ అతనికి అనవసరమని. దేనికి ఒప్పుకుంటున్నాడు గనుక యీమధ్య మనమాట!!

కొత్త శివరామకృష్ణప్రసాద్—తెనాలి

కురుక్షేత్రంలో కృష్ణుడుగా రామకృష్ణను వేసివుంటే ఎలా వుండేది?

నావల్లనే జిల్లాలు అమ్ముడుపోయాయి అని వుండేవాడు కాడు రామకృష్ణ. వినయ విధేయతలూ భయభక్తులూ స్నేహపిపాసా గలవాడు. చక్రధారిలో వలె మెచ్చుకునేవారుప్రజలు. "నేను అనే అహమే నిన్ను పాడు చేస్తుంది" అన్నది ఉవాచ. కాని ఆ అహం యితర్లను కూడా బాధ పెడుతుందని కురుక్షేత్రం తర్వాతనే తెలుసుకున్నాను!

'పల్లెసీమ' చూశారుగదా! జయసుధ నూరట్టుకు జారతాది సితుక్కు సితుక్కు వానసుక్క పాటలో ఆమెను చూస్తుంటే మీ కేమనిపించింది?

వానసుక్క అటు పడుతుండగా, అసలు సుక్కోటి పోసేసి, చలివలిగా కొంచెం కొంచెం చిరుజల్లు మీద పడుతుండగా, ఎటో ఎటో అదీ యిదీగా నొక్కేసి వూపిరాడకుండా బిగించి కుదిపేద్దా మనిపించింది. మూడు రూపాయలు పెట్టిన తర్వాత ఆ మాత్రం మూడ్ రాదా మనకు? రాకూడదన వచ్చు ఆమె యీ రాతచూస్తే. అన డానికామెకు అధికారం లేదుగనుక మీ యిష్టం తర్వాత!!

'జయ" త్రయంలో మీ కెవరంటే యిష్టం?

ఎవరన్నా నా కిష్టం లేదు. భానుమతులూ అంజలులూ సావిత్రులూ జమునలూ—యీవెన్ కృష్ణకుమారిలూ కూడాకారు వీళ్ళు. సడన్‌గా వచ్చారు. అఖండంగా దున్నేస్తున్నారు, పరిశ్రమ పెరిగిపోయింది. నిర్మాతలు పెరిగిపోయారు. ఆదాయం ఆనాటి వాళ్ళకంటె పదింతలు కనిపిస్తోంది. నించుని "పోస్" చేసుకుందుకుకూడా తీరుబడి లేకుండావచ్చింది పరిస్థితి! దేని కభిమానించాలి? దేని కానందించాలి! పట్టుమని పది నిమిషాలు సొంత జీవితం గురించి ఆలోచించడం లేదు వీళ్ళు!!



వచ్చేవాడికి 'అర్జంటు' అన్నంత ఆలోచనతో అత్యవసర పరిస్థితికి అనుకూలంగా తయారై కూర్చుంటారు కొందరాడపిల్లలు. 'ఏడుగంటలప్లేన్'కి పోవలసినవాడు ఆరున్నరకు ఒక్కసారి కారుదిగేసి అహానలభై అయిదునిమిషాలకు పోతాడనుకున్నప్పుడు తప్పదీ రేపే ఏర్పాటు! పక్కన పరుపు పరిచేసి టెలిఫోన్‌మీద విజయవాడ కొనేసి గుంటూర్ని అమ్మేయ్యగలుగుతున్నారీనాడు 'భారీ' వ్యాపారమర్మాలు తెలిసిన సుందరాంగులు కొందరు! ఉపయోగించకుండా వుండిపోయిన 'మన్మధలీలల' సుందరీమె!

రూపాయలు లెక్కపెట్టుకోవడమూ నేనూ మీకూకనిపిస్తే "ఓస్! వీడేనా!" అనుకోవడమూ తప్పితే!!!

ఆర్. శ్రీరామచంద్రమూర్తి—వినుకొండ

సునందిని ఏం చేస్తోంది? కాస్త పుష్ యివ్వకూడదూ?

కూడదు! అందుకు చాలామంది పెద్ద పెద్ద వాళ్ళున్నారామెకు! వాళ్ళిస్తున్నారు. పైకెగురుతోంది. మనం కుర్రాళ్ళం చిన్న వాళ్ళం. మన "పుష్"ను ఆమె కోరితే గదా యివ్వడం మానడం అన్నది చెప్పగలం? ఆమె ఒక్కతే కాదు, ఇప్పుడొస్తున్న ప్రతి కొత్తపిల్లా కూడా సరాసరి పెద్దవాళ్ళ దగ్గరకే పోతోంది. "పుష్" యిమ్మని అడుగుతోంది. ఓపికున్నా లేకపోయినా యిస్తున్నారు వాళ్ళు ఎంతో కొంత! అదే నిజమైన సరైన "పుష్" అనుకుంటున్నారువాళ్ళు! మనమేంచేస్తాం!!

కె పురుషోత్తమ పాత్రో—విశాఖ

శ్యాం బెనిగల్‌ను ఎత్తేస్తున్నట్టే అనంత నాగ్‌నూ ఎత్తేస్తున్నాయి కొన్ని పత్రికలు! యీ ఎత్తెయ్యడంతో వాళ్ళు పైకొచ్చేస్తారా?

ఎవరో ఎత్తుతున్నారని మీరనుకుంటే అది మీభ్రమ. వాళ్ళే ఎత్తించుకుంటున్నారు. అంతే! ఎత్తించుకునే వాళ్ళున్నప్పుడు ఎత్తే వాళ్ళది తప్పని నేను అనను. పైకెత్తడం, మొయ్యలేక పోయిన తర్వాత క్రింద పారెయ్యడానికే అన్నదికూడా మరువరాదు మనం. శ్యాంబెనిగల్ తెలుగు దర్శకులకంటె గొప్పవాడు కాదు, అనంత్‌నాగ్ ఎవరో నాకు తెలియదు. అంతా వాణిశ్రీదయ!! దాసర్నీ విశ్వనాథ్‌నూ కొట్టెయ్యగల ఓ దర్శకుణ్ణి ఉత్పత్తి చేసేస్తోంది "తెలుగు దర్శకుల కార్ఖానా"లో!

ఎల్. చంద్రమౌళి—విశాఖ

వివాహం అయిన స్త్రీలను పాడుచెయ్యకూడదన్నాడు వాత్సాయనుడు. మీవ్యాఖ్య?

పాడవాలన్న కోరిక కాకపోవచ్చుగాని సుఖపడాలన్నకోరిక మేరకైనా ఆమె మరోచోట సుఖపడవచ్చుగదా మీరు కాదన్ననాడు? అప్పుడేమౌతుందట మీరు పాడుచెయ్యడం అన్న సమస్య! వాత్సాయనుడు అలాచెప్పాడని నాకు తెలియదుగాని యీ ప్రశ్న చదివాక అతడిఆత్మకూడాతప్పకుండా నేనుభయస్తుణ్ణే కొంతైనా అని ఒప్పుకుంటుంది!!

మీరెప్పుడైనా దేనికైనా రిబ్బన్ కట్ చేశారా?

అనేకసార్లు చేశాను. మొదట కాస్త భయపడ్డాను. తర్వాత మామూలైపోయింది, కట్ అయిన ఏముక్కా నన్నొదలడం లేదిప్పుడు ఎక్కడెక్కడికో ఎగిరిపోయినా. మొదటి రిబ్బన్ కంగారుపడింది సరిగ్గాతెగక. ఫట్‌మని రెండువేళ్ళూ ఉపయోగించాను తర్వాత. "కుయ్యో" మని చిరిగినా తర్వాత హేపీగానే ఎగిరిపోయింది!!

కురుక్షేత్రంతీసి కృష్ణ హైద్రాబాద్ పత్రికల సర్క్యులేషన్ ఆర్నెల్లు నిలబెట్టాడు. కాగడాకేమిచేసినట్టు?

అనాడుకూడా కృష్ణ"చిత్రాలయ" పెట్టించాడు శ్రీధర్‌చేత! నేను అనుజుణ్ణీ కులజుణ్ణీ కాను ప్రోత్సాహం అందుకుందుకు! "నాకూ మరింత మరింత కావలసింది సంపాదించుకోవాలని బుద్ధి పుట్టిందిప్పుడు కృష్ణా—నీ సహకారం అవసరం" అని అనిఅడిగానుమొన్ననే. "సినిమా తీసుకోండి, నేను నటిస్తాను" అన్నాడు! ఆఓపిక నాకులేదనీ డబ్బుపెట్టేవాళ్ళు నాలాటివాళ్ళదగ్గరకు రారనీ అతనికి బాగాతెలుసు! అందుకే ఆ సజెషన్ యిచ్చాడు! నేనునోరుమూసుకున్నాను!!

మందలపురోశయ్య—బండ్లవారిపాలెం

సినీతారల సెక్సుజీవితాలు ఆరోగ్యసూత్రాలు అని ఒక ఎడిటోరియల్ వ్రాశారు మీరు. తారలు అదిపదివైనా ఆరోగ్యాన్నీ వయస్సునీ యౌవనాన్నీ కాపాడుకుంటారని ఆశించవచ్చా?

చదివే తీరుబడివుండదు చాలామందికి ఇంటికి చేరేసరికి ఎవడో ఒకడు వుండనే వుంటాడు! ఒక సినీరమణి ఒకవూళ్ళో ఒక ఫంక్షన్‌కి వస్తానని ఒప్పుకుంది. బయలుదేరే సమయానికి పర్సులోంచి రెండువేలు తీసి చూపించాడొకడు సరాసరి సరికొత్తగా చక్కావచ్చేసి. అంతే! పర్సు చూసింది — అటు ప్రజల్ని

ఎడిటర్స్ మెయిల్

ఊహించుకుంది. పర్సుచూసింది. అటు ప్రజల్ని ఊహించుకుంది. చివరికిపర్సు కేసేమొగ్గింది. ప్రజల్ని గాలికిఒదిలేసింది. పర్సుచూపించినవాడు అలాటి మరో అరడజను పర్సులు చూపించాడు తెల్ల వార్లూ. మరో అరడజనుమంది అయి పోయారు. మొత్తం ఏడుగురు. ఏడు రెళ్ళు పధ్నాలుగువేల సంపాదన ఉద యానికి! నిజానికావూరు ఆషూటింగుకు ఆమెను తెచ్చిన నిర్మాత యిచ్చేది పదిహేనువేలు. అందులో అయిదు ఎలాగూ ఎగగొడతాడు. పదియిస్తాడు. కాని ఆ ఒక్కరోజు రాత్రి ప్రజల్ని దిగదుడిచి ఆమె సంపాదించింది పధ్నా లుగువేలు! ఇంక నేనేమిరాస్తే ఏమిటి? వాళ్ళు చదవాలిగా? చదివినా ఆచదువు అమ్మా నాన్నా ఒప్పుకోవాలిగా! నేనూ బాగా సంతోషపెట్టగలను ఆతారను! కాని నేనుకాదు కావలసింది ఆమెకు. కేవలం డబ్బు. అది కప్పి పుచ్చుకుందుకు నన్ను యీర్ష్యగా ద్వేషంగా చూస్తుందికూడా! పాడుజన్మ!!

కె. ఎస్. రావు — రాజోలు

శవవల్లనే కురుక్షేత్రం చిత్రం జిల్లాల వారీగా అమ్ముడుపోయిందన్న శోభన్‌బాబు అహంకారానికీ అబద్ధానికీ సరైన జవా బిచ్చారు మీరు గతసంచికలో. కృష్ణకు సరైన న్యాయంచేశారు. అదిచదివిన తర్వాత కృష్ణ రియాక్షన్?

వుండదు! ఎంతైనా వాళ్ళూవాళ్ళూఒకటే! "కృష్ణకు కాగడా హెచ్చరిక!" — ఎంతో బాగుంది. ఆంధ్రదేశం ఆనందించింది మీస్నేహ పిపాసకు. ఏమంటాడు కృష్ణ?

ఏమీఅనలేదు, అనగలిగినా "నీకేమీ తెలియదు" అంటాడు! అంతే!!

"వెనకలు బాగున్నాయి. ముందులు మోజు పుట్టిస్తున్నాయి. మనిషినలుపు. ముఖం నిగనిగలు మెరుస్తున్నది. కాని పళ్ళెత్తు, ఆ ఎత్తుకూడా అందమే ఆ అమ్మాయికి" అన్నారు ఒక జవాబులో. సరిగ్గా అలాటి పిల్లేవుంది మాపక్కింట్లో. అదోలా చూస్తుంది. చూడనట్టు నటిస్తుంది, చూస్తూనే వుంటుంది. ఆమెకుపెళ్ళయింది. కాపురం చేసుకుంటోంది, ఏంచెయ్యాలి? ఏదైనా జరిగిపోతే పాపంకాదా?

యీ సృష్టిలో పుట్టడమే ఒక పాపం, పుట్టినతర్వాత పాపపుణ్యాలన్నవి ఆభగ వంతుడికి చెందినవే. "నీ కర్తవ్యం నువ్వు నిర్వహించు. తర్వాత నేను న్నాను" అన్నాడు ఒకడి పెళ్ళామైన రాధతో పొత్తుమరిగిన కృష్ణభగవానుడు గీతలో మనతో! శరీరం కోరికల సమ్మేళనం. మనస్సు మకరందం లాటిది. రెండూకలిసి "ముందుకుపో" అని మిమ్మల్నిగెంటినా, "ముందడుగు



రౌడీల్లా కనిపించేవాళ్ళన్నా రౌడీలన్నా సహజంగా భయపడతారు కొత్తపిల్లలు. సినిమా పిల్లలకి కొందరికి రౌడీల సపోర్టు సహజంగాఅవసరం. పరస్పరం లాభనష్టాలకి చెందిన అవగాహన వుంటుంది గనుక ప్రమాదాలకీ భయాలకీ అవకాశంవుండదు. ఎవరు తనని మోసంచేస్తే చెయ్యబోతే జయచిత్రకు శ్యామ్‌కుమార్ అవసరం ఏర్పడిందో మహేష్‌వారి "ప్రేమించి పెళ్ళిచేసుకో" చిత్రం చూస్తేగాని చెప్పలేం!

వెయ్యి" అని అమెనుగెంటినా, అదంతా గీతాసందేశమే! గీతాసారమే! మనస్సూ మమతా అన్నవి యీనాడు పుట్టినవికావు. అలాగే కోరికా వాంఛా అన్నవికూడా యీనాటివి కావు. తరతరాల యుగ యుగాల అనుబంధాలు. ఆమె ఎవరో, ఎక్కడ పుట్టినతర్వాత ఎవరికి పెళ్ళాం అయిందో, అయిన తర్వాత ఎప్పుడూ లేని ఒకభావం మీమీదనే ఎందుకుఏర్ప డిందో, మొగుడొకడున్నాడని తెలిసి కూడా మరులు మీపట్లనే అలా ఎందుకు ప్రదర్శిస్తోందో అదంతా సామాన్యులం మనం చెప్పగలిగేది కాదు! నీతి నియ మం అన్నవి నిజమే. కాని ఒకమనిషి ఒక చోట చచ్చిపోయి మరోచోట పునర్జన్మ పొందినా పూర్వజన్మ వాసన పోదని సైంటిస్టులే ఒప్పుకుంటు న్న యీరోజుల్లో, ఒకపిల్లకు ఒక కుర్రాడిపట్ల (పెళ్ళయికూడా) ఆమోజు పుడుతోందంటే అదెందుకొప్పుకోదు సమాజం? పెళ్ళిళ్ళు వేరు, జన్మలు వేరు. పాపపుణ్యాలమీద "నిఘంటు వు"ను కాలేను నేను!

కె. ఎస్. ఆర్ స్వామి — రాజమండ్రి

ఒకామెకు దాదాపు యాభై అయిదేళ్ళు. మనిషి పుష్టిగా బొద్దుగా వుంటుంది. నలభై ఏళ్ళుగా కనిపిస్తుంది. పెద్ద పెద్ద అవ యవాలు. చూస్తేనే కామం రగులుతుంది ఎంత కుర్రాడికైనా. నావయస్సు యిరవై మూడు. నన్నోరోజున ఎవరూ లేన ప్పుడు లోపలకుపిల్చి బుజ్జగిస్తున్న ట్టుగా "జున్ను" పెట్టి మంచంమీదకు తోసి మీదపడింది. భయపడ్డాను. అంత బరువు నామీద పడుతుంటే భరించలేక విడిపించుకుని పారిపోయాను. ఆరాత్రి నాకు నిద్రపట్టలేదు. అంతంత సౌష్టవాలు! అంతంత ఎత్తులు! నాకే వెళ్ళాలనిపించింది అక్కడకు మళ్ళీ. ఏమిటీతేడా? ఎందుకు భయపడ్డట్టు మొదట నేను!?

అభయం లేకపోతే, అక్కడేదైనా జరిగిపోయి మీరు ఓడిపోయుంటే ఆ రాత్రి మీకా ఆలోచన్లురావు. మంచి పనిచేశారు! కంగ్రాట్యులేషన్సు! మళ్ళీ వెళ్ళండి ఎవరూలేనప్పుడు. నిన్ను నేను ప్రేమిస్తున్నాను అనండి. ఒక షరతు పెట్టండి, "మందు తెస్తున్నాను నువ్వు మూడురౌండ్లుకొట్టు — నేను నాలుగు కొడతాను" అని ఒప్పించండి. ఆ తర్వాత చెప్పండి ఏంజరిగిందీ! గెలుపు మీదే! నా ఓటు మీకే!

ఎ. ఎస్. మూర్తి — రాజమండ్రి

పరస్త్రీ సంపర్కంతప్పని నీతులు చెబుతూ మనిషి అటే పోతూ వుంటాడు. ఏమిటీ బలహీనత?

దేహం ఎమర్జన్సీ డిక్లేర్ చేసిపారేసి మనస్సును అరెస్టు చేసి కటకటాల్లోకి తోసేస్తుంది. మనస్సుకీ దేహానికీ గొడ వొస్తే సహజంగా గెలుపు దేహానిదే!

మంచివాళ్ళకి కూడా శత్రువులుంటారు. ఎందుచేత?

మంచి తనమే అందుకు కారణం. తస్కరులు పండు వెన్నెల్ని భరించ గలరా!!

సుదర్శన్ — భీమవరం

సినిమా విలేఖరికీ రాజకీయ విలేఖరికీ తేడా?

సినిమా విలేఖరి "నిజాలు" రాయలేక పోయినా అబద్ధాలకు పాల్పడ నవస రం లేదు. రాజకీయ వ్యాసంగంలో "నిజం చెబితే నామీద ఒట్టు" అను కోక తప్పదు!!

విజయ్‌కిశోర్ — గుంటూరు

"అంతరాంతరాల్లోని ఆత్మ కోరే కోరి కల్ని హద్దుల్లో అభిరుచుల కనుగుణంగా తీర్చు కోగలగాలి" అన్నారు మీరు ఒక ఎడిటోరియల్‌లో. అంటే మీరు వ్యభిచారాన్ని బాహాటంగా పరోక్ష పద్ధతిలోనే కావచ్చు ప్రోత్సహిస్తున్నట్టే కదా?

మనం ప్రోత్సహించకపోతే ఆగిపోవు అదీ తాగుడూ కూడా. మేనకా గాంధీ ఎడిటింగ్‌లో వస్తున్న "సూర్య" పత్రిక చదవలేదా మీరు? వ్యభిచారం వుంటే మిగిలిందేమిటి — దాన్నెవరు రూపు మాప గలరు — కాగా లైసెన్సు యిచ్చెయ్యొచ్చు అన్న గొప్పరచన వెలువడింది అందులో! అయితే ఆ రచన నా రచన తర్వాతనే వచ్చింది. అదొక్కటే మనకు మిగిలే ఖ్యాతి!

వి. కె. హరినాథ్ — నిర్మల్

కురుక్షేత్రంలో జ్యోతిలక్ష్మి పూర్వంకంటె బాగా పెంచేసుకుంది సౌష్టవాల్ని! చూశారా?

చూశాను. పిల్లలు పుట్టిన తర్వాత పెరిగే పునర్యౌవనమే అసలు సిసలైన నిజమైన యౌవనం! ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగి స్తుందా యౌవనం శృంగారంలో

అభిమన్యుడు (చంద్రమోహన్) చచ్చిపో యాకకూడా శ్వాసపీలుస్తున్నాడు! అదెలా సాధ్యం?

చచ్చిపోయింది అభిమన్యుడుగాని చం ద్రమోహన్ కాదుగదా! పీల్చుకోక పోతే కామేశ్వర్రావుగారు కట్ అనే లోపల తను పోతాడు!! కొత్తడైరె క్టర్లు స్పీడ్‌కోసం ఏడిచేది యిందుకే!

సిరిసిరిమువ్వలో జయప్రద కంటె ఆమె చెల్లెలుగా నటించిన (కవిత కదా?) ఆమె బాగుంది నాకు. హీరోయిన్ కంటె సెకండ్ హీరోయిన్ నచ్చడానికి కారణం?

ఒళ్ళంతా పల్చగా పుల్లలావున్నా కొత్త యౌవనపు లక్షణాలు గుబాళించే ?

(తరువాయి 13 వ పేజీలో)

ఇందిరా ప్రియదర్శిని నెహ్రూ గాంధీతో

పరకాయ ప్రవేశం



పరికిణీ కట్టి పావడా ఒకటి పైన పారేసుకుంటే పదిహేనేళ్ళ వయస్సు తగ్గిపోతుంది ఏ ఆడదానికైనా. ఆ దుస్తుల్లోనే వుంది ఆ గమ్మత్తు. వెనుకనుంచి లాక్కోవడం, క్రింద నుంచి క్రమంగా వాసన చూసుకుంటూ పైకి లేవడం వగైరా పద్ధెన్నో నేర్పాడు అక్కినేని తనతర్వాత వచ్చినహీరోలకు. శృంగారమన్నది వెనకనుంచి ప్రారంభమైతేనే దానికో సాఫల్యం అన్న కాగడాశర్మ నమ్మకంతో ఆనాడూ యీనాడూ కూడా ఏకీభవిస్తున్నాడు అక్కినేని! పి. ఎ. పి. వారి "ఆలుమగలు" చిత్రంలోని దృశ్యమిది!

భారత ప్రధానమంత్రిణి శ్రీమతి ఇందిరా పద్మినీ ప్రియదర్శిని నెహ్రూ గాంధీకి ప్రణామములు!

మీ సంబోధనలోనే తెలుస్తోంది మీరు హాచ్‌పోచ్ పార్టీకి చెందిన అపోజిషన్ వర్గమని. ఎలాపిల్చినా బాధలేదు, నా పేరులో పద్మిని లేదు!

సారీ! నేను అపోజిషన్‌వాణ్ణికాదు. సామాన్యుణ్ణి. మొదట్నుంచీ మిమ్మల్ని యిందిరా గాంధీగానే ఎరుగుదుము. అన్ని పేర్లు కొత్తగా కలిశాయి గనుక పద్మిని అనే అందమైన పేరుకూడా జోడించేశాను అనుకోకుండానే.

ఈ జోడించడం అన్నదే నాకర్థంకాదు. ఇది శుద్ధ అపోజిషన్ బుద్ధి. ఏది మాట్లాడినా సర్కాస్టిక్‌గా మాట్లాడటం. ఎలామాట్లాడినా వెక్కిరిస్తున్నట్లు కనబడడం వాళ్ళ జన్మహక్కు. ఒకందుకు మెచ్చుకుంటున్నాను మిమ్మల్ని సామాన్యుడుగా కనీసం "సారీ" అన్నందుకు. వాళ్ళు అదికూడా అనరు ఎంతసేపూ దుయ్యబట్టడం యింత బురద చల్లడం తప్పితే....

థ్యాంక్స్! కాని నాదో చిన్న సందేహం... ఏమీ అనుకోకపోతే?

ఎందర్ని గురించి ఎన్ని అనుకోగలను? అంత తీరికకూడా లేదునాకు. అడగండి.

భారత సాంప్రదాయం ప్రకారం శ్రీమతి అని ఎవర్ని అంటారు?

అదే వెక్కిరింపు అంటాను నేను. భర్త బ్రతికుండకపోతే మాత్రం అతగాడి భార్యగా "శ్రీమతి" అని అనిపించుకునే హక్కుండదా?

వుంటుంది వుంటుంది! కాని భర్త పోయిన వాళ్ళనందర్నీ అలా పిలవడంలేదు సమాజం. "గంగా భాగీరథీ సమానురాలైన" అని మాత్రమే సంబోధిస్తారు!

అదిమరీ దురన్యాయం. అంత పవిత్రమైన మహానదులతో ఒకమనిషిని— అందునా భర్తలేనిదాన్ని సంబోధించడం కంటె "శ్రీమతి" అనడంలోనే కాస్త గౌరవం లభిస్తుంది గంగకీ భాగీరథికీ!

రాజకీయ తంత్రజ్ఞతలోనే కాదు సాహితీ సంపదలోనూ సాంప్రదాయాల నిర్వచనంలోనూ కూడా ఆరితేరిన వారు మీరు. నిజానికి భరతమాత గర్భ శుక్తి ముక్తా ఫలమంటే మీరే. ధైర్యానికీ ధీశక్తికీ ప్రతిరూపం మీరు....

పొగడ్డానికొచ్చారా? ఏదైనా అడగడానికొచ్చారా?

సారీ! మా అక్కినేనిలాగే మాట్లాడున్నారు కరక్టుగా. ఆయనాయిలాగే అంటారు పొగడ్తమీద ప్రబలమైన ఆశవున్నా పొగిడించుకోవడం యిష్టంలేని నిక్కచ్చి మనిషన్నట్టు....!

ఆయనెవరో నాకు తెలియదు. పొగడ్తల బరువూ దండలబరువూ తెగ మోసేశాను. వాటిమీద యిప్పుడు నాకు ఆసక్తిలేదు!

ఇప్పుడు ఆసక్తి అనేది మీలో ఏదైనా వుంటే అదేమిటి? దేనిమీద?

నా ప్రజలమీద. నా దేశంమీద. నా దేశం భవిష్యత్తుమీద.

సృష్టి పుట్టినప్పటినుంచీ కోరినా కోరకపోయినా ప్రతిపాలకుడూ చెప్పినమాటలూ చెబుతున్న మాటలేగాయివి! మీరు కొత్తగా చెబుతున్నారనీ జన్యూన్‌గా చెబుతున్నారనీ సామాన్యుణ్ణి నేనెలా నమ్మగలను?

ఒక సామాన్యుడి నమ్మకంతో గాని ఒక ప్రత్యర్థి విశ్వాసంతోగాని నాకు పనిలేదు. దేశంలోని సామాన్యులంతా నన్ను నమ్మినప్పుడూ నేనే కావాలనుకున్నప్పుడూ నేనులేకపోతే దేశమే లేదన్న విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నప్పుడూ ఏ ఒక్కడో పదిమందో లక్షమందో కించిజ్ఞులైన సామాన్యులతో నాకు పనిలేదు!

మీ గొప్పదనాన్ని గురించి వాళ్ళని కూడా కన్విన్స్ చెయ్యడం మీ ధర్మంకాదా?

నాలో నిజంగా గొప్పదనం వున్నప్పుడు నేనెందుకు కన్విన్స్ చెయ్యాలి వాళ్ళని? నేడు కాకపోతే రేపైనా వాళ్ళే కన్విన్స్ అవుతారు. కాకపోతే వచ్చిన ముప్పులేదు. ప్రతి పక్షంగా మిగిలిపోతారు ఆర్. ఎస్. ఎస్. లాగో ఆనంద్‌మార్గ్ లాగో.

అంటే మీ గొప్పదనాన్ని గుర్తించి మిమ్మల్ని ఆరాధిస్తూ వూరేగలేని సామాన్యులంతా ఆర్. ఎస్.ఎస్. వాళ్ళూ ఆనంద్ మార్గ్ వాళ్ళూ అవుతారా?

తప్పకుండా. సూర్యుణ్ణి చూసి ఆయన కాంతి పుంజాల్ని గుర్తించలేని జీవాల్ని గుడ్లగూబలనీ గబ్బిలాలనీ అనకతప్పదుగదా? మీరు గుడ్లగూబల్ని గుడ్లగూబలనీ గబ్బిలాల్ని గబ్బిలాలనీ అంటారు. నేనా మాటలకు బదులు నామాటలు వాడతాను. నా దృష్టిలో వాళ్ళూ అవీ ఒకటే!

ఇన్నిన్ని చక్కటి నిర్వచనాలిస్తారు. ఎంతో తెలివుంది. కాని యీ తెలివితేటల్నీ యీ పరేంగితజ్ఞానం తొంగిచూసే యీవ్యక్తిత్వాన్నీ "ప్రజాస్వామ్య" బద్ధంగా నడిపించుకోగలిగివుంటే ఎంత బాగుంటుందన్నదే మీ ప్రత్యర్థుల ఆశకూడా. దీనికేమంటారు మీరు?

ప్రత్యర్థులన్నవాళ్ళు మంచి కోరుతున్నట్లు నటిస్తూ చెడును ప్రచారం చేస్తారు. ఆశ అన్నారే—అది ఆశ కాదు—ఏదో విధంగా నన్ను తుదముట్టించి నా హోదా తాము కాజెయ్యాలన్న దురుద్యోగం!

ప్రజాస్వామ్యంలో గెలుపూ ఓటమీ అనేవి ఎప్పుడూ వుండనే వుంటాయిగా? కలకాలం ఏఒకరూ కూర్చోలేరుగా పదవిలో?

ఎందుకు కూర్చోలేరు? ప్రజాభిమానం వున్నంతవరకూ ఎవర్నీ ఎవరూ దింపలేరు ఆరునూరైనా నూరు ఆరైనా!

మీకున్న ప్రజాభిమానం ప్రత్యర్థులకు వుండదనీ లేదనీ ఎందుకనుకోవాలి? ఈరోజు మీకున్నప్రజాభిమానం రేపు ఉండక పోవచ్చుగా? నిన్న వాళ్ళకి లేని ప్రజాభిమానం నేడు రావచ్చుగా?

ఛస్తే రాదు. ఎలా వస్తుంది! మొత్తం ప్రజాభిమానం నా దగ్గరే వుంది. ఇంకెక్కడాలేదు. వుండదు. వుండకూడదు!

ఎందుకు ఉండ కూడదు?

దేశ భవిష్యత్తునూ ప్రజల అభ్యుదయాన్నీ నేను మాత్రమే కోరుతున్నాను కాబట్టి!!

వాళ్ళు కోరడం లేదని మీరెలా అనగలరు?

నేనుండగా యింకొకళ్ళు కోరలేరు. కోరకూడదు కూడా!

ఎడిటర్స్ మెయిల్

(12 వ పేజీ తవారుయి)

పిల్లయినా అలాగే ఆకర్షిస్తుంది. జయప్రదకంటె కవిత వయస్సు తక్కువగా కనిపించడమూ నాజూకుతనంలోంచి నాణ్యమైన పరువాల్ని రాల్చడమూ కారణాలు అందుకు! ఒకప్పటి దేవికవంటి ఒక సెకండ్‌యూత్ పడుచునూ సరిగ్గా యిలాగే కవితలాగే వుండే కుర్రపిల్లనూ పట్టుకొచ్చాడు ఓ స్నేహితుడుటనాడు ఓహోటలుకు. కవితలాటి దాన్ని సెలక్ట్ చేసుకుని దేవికలాటి దాన్ని ఆతగాడికి ఒదిలేశాను. ఎటు వంచితే అటువంగే పిల్లలో లభించే సంతృప్తి "కొంచెం కాలు అటు పెట్టు" అని మనం రిక్వెస్టు చేసి పెట్టించుకోవడంలో దొరకదు గదా!*

పరకాయ ప్రవేశం



వెళ్ళాడి కాపురాని కొచ్చాక, తరితీపులు కొంతగా తగ్గిపోయాక కూడా ఆడదంత మధుర మధుహాసంతో మీదమీదకు చేరిందంటే దాని వెనకాల కావలసినంత ప్లానేదో వుండి తీరుతుంది! ఉమ్మిడివారి షాపులో కొత్తవెరైటీ నెక్లెస్ చూశాననో నల్లివారికొట్లో కళ్లు జిగేల్‌మన్న చీరచూశాననో కక్కేంతవరకే మగవాడికి ఆతావాత్మ్యత నిలబడుతుంది. ఆ తర్వాత యింతింత ప్రేమలన్నవి అతగాడి సంపాదన మీద ఆధారపడి బ్రతుకుతాయి! పి. ఎ. పి. వారి "ఆలుమగలు"లో చూడవచ్చు యీ సరసం!

కూడదు అంటున్నారు! అంటే మీరున్నంత కాలమూ వాళ్ళు ప్రజాభిమానాన్ని సంపాదించుకోకూడదనా?

కూడదు!

అంటే!!

అంటే గింటే ఏమీలేదు. అది అంతే. మాతాతగారు మాతండ్రిగారు నేను అందరమూ అఖండంగా ధారపోసేశాము దేశంకోసం మాశక్తి సామర్థ్యాల్ని. ఎంతెంతో త్యాగం చేశాం. రేపు మాఅబ్బాయి ఎంతో ధారపొయ్య బోతున్నాడు. ఇప్పటికే చాలా శాక్రిఫైస్ చేశాడు దేశం కోసం. కష్టపడి మీరో యిల్లు కట్టుకుంటారు. దేనికి? అందులో కలకాలం వుండడానికేగా! ఆ ఆశ మీకుండవచ్చా—అంతంత త్యాగాలుచేసిన మాకుండకూడదా?

మీ వాదన ఒక విధంగా బాగుంది. కాని నిజమైన త్యాగం ఫలితాన్ని కోరదుగా?

అదంతా వేదాంతం. ఇప్పుడు మనం బ్రతికేదీ బ్రతకదల్చిందీ వేదాంతంలో కాదు, సోషలిజంలో.

సోషలిజానికీ దేశాధినేతలుగా మీకుటుంబమే వుండాలన్న మీ వాంఛకూ సంబంధమేమిటి?

దేశాధినేతలుగా మేము వుంటేనే సోషలిజం వస్తుంది. ఇంకెవరు వచ్చినా "అనార్కీ" మాత్రమే వస్తుంది. "ఖావోస్" మాత్రమే మిగులుతుంది.

"అనార్కీ" "ఖావోస్" "రియాక్షనరీ" "ఫాసిస్టు" ఎన్నెన్నో వచ్చేశాయి శబ్దాలు ఇటీవల మీకాంగ్రెస్ నిఘంటువుల్లోంచి. అంటే కాంగ్రెసుకు చెందనివాళ్ళందరూ 'అనార్కీ'ని సృష్టిస్తారు. 'ఖావోస్' రగులుస్తారు. వాళ్ళంతా 'రియాక్షనరీస్' 'ఫాసిష్టులు'— యింతేనా మీవుద్దేశం!

సరిగ్గాఅంతే!

అలాగేమిమ్మల్నీఅంటున్నారు వాళ్ళంతా— డిక్టేటర్‌అనీ హిట్లర్‌అనీ నియంతఅనీ ఇదంతా నియంతృత్వమనీ. ఎలాకాదనగలరుమీరు? వాళ్ళని మీరు అలాఅంటే వాళ్ళు మిమ్మల్ని యిలా అనడంలో అసంబద్ధత ఏముంది?

ఎవరండివాళ్ళంతా? అప్పుడో ఎప్పుడో కాంగ్రెస్‌లోంచి బయటకుపోయి వేరే జెండాలు పాతిన వాళ్ళేకదా!

వేరేజెండాలవాళ్ళు ఎందరో వచ్చేసి మీ కాంగ్రెస్ జెండాలపక్కన పాతుకోవడం లేదూయిప్పుడు? అలాగే వాళ్ళూ వేరేపోయి పాతుకున్నారు ప్రతిపక్షాలుగా. తప్పేముంది?

వాళ్ళుచేసింది ఒప్పైతే ఎప్పుడో అధికారంలోకి వచ్చివుండేవారు!

వచ్చేస్తారేమోనన్న బెంగతో భయంతో, రాకుండా చెయ్యడానికి ఒకే ఒక్కదారి వుంటే ఎమర్జన్సీ అనిపేరుపెట్టి ఆదారి ఉపయోగించి జైళ్ళలోకి తోసేశారుగా?

ప్రజల భద్రతనూ దేశక్షేమాన్నీ దృష్టిలో పెట్టుకుని గూండాయిజాన్నీ రక్తపాతాన్నీ అదుపులోపెట్టడానికిగాను నేను ఆ అయుధం ఉపయోగించాను. తప్పేముంది?

దేశభద్రతకుచెందిన వాంఛా రక్తపాతం రాకుండా చెయ్యాలన్నదీక్షా కలవాడూ మహనీయుడూ ఒకనాటి స్వాతంత్ర్య సమరవీరుడూ కాదా జయప్రకాష్? మీకున్నపాటి దేశశ్రేయస్సు ఆయనకు లేదంటారా?

అవన్నీ ఆస్వాతంత్ర్య పోరాటంకాలంలోవుండేవిఆయనకు! ఇప్పుడున్నాయనుకోను!

ఎందువల్ల?

ఇప్పుడుకూడా ఆయనలో ఆదేశభక్తి వుంటే అధికారంలోఉన్న నన్ను ఎదిరించడు. నా ఉనికికీ నాఅధికార భద్రతకూ ముప్పుగా పరిణమించడు. ఆయనమీద నాకెంతో గౌరవంవుంది. కాని నామీద ఆయనకులేదు!

లేదని ఎలా అనుకోగలుగుతున్నారు?

ఉంటే నాపదవిని సమర్ధించేవాడు. మా నాన్నగారి స్నేహితుడిగా నాక్షేమాన్నే కోరేవాడు. ప్రత్యర్థులకు వెనుక దన్నుగా నిలబడి నన్ను అటపట్టించడానికి ప్రయత్నిస్తాడా?

పరిపాలనా యంత్రాంగంలో అసమర్థతా ఆశ్రితపక్షపాతం అవినీతీ తెగపెరిగిపోయినందున కదా ఆయన ఉద్యమంలోకి దిగింది?

ఎక్కడలేదు అవినీతి? ఎక్కడలేదు పాలనాయంత్రాంగంలో స్థబ్దత? ఎక్కడలేదు ఆవినీతి అంటున్నారు! చాలా బాగుంది! అంతటా వున్నప్పుడు ఒక్క కరుణానిధినే ఎందుకు పారేశారు వీధిలో? ఒదిలెయ్యవచ్చుగా చూసీచూడనట్టు?

ప్రత్యర్థి కాకపోతే అలాగేచేసే దాన్ని. ఋణశేషం శత్రుశేషం వుంచకూడదన్నది రాజనీతి. ఆయన కాళ్ళావేళ్ళాపడి కాంగ్రెస్‌లో చేరిపోతే ఎవరేమంటామటాయన్ను!

కాంగ్రెస్‌లో చేరిపోతే కరుణానిధి పాపాలన్నీ గంగలో ములిగితే కొట్టుకుపోయినట్టు కొట్టుకుపోతాయా?

కాంగ్రెస్ ఒకమహాసంస్థ. మహావ్యవస్థ. గంగలో ములిగితే పోనిపాపాలుకూడా సోషలిజం వైపుకు పురోగమించిపోతున్న యీమహాసంస్థకు చెందిన మహాప్రవాహంలో ములిగితే తప్పకుండాపోతాయి! ఈరోజున బయటకుపోయి పెద్దపెద్ద నీతికబుర్లు చెబుతున్న జగ్‌జీవన్‌రామ్ పాపాలన్నీ యీమహానదిలో వుండగానేకదా క్షాళన చేసుకున్నది?

అదెలా?

ఎలాఏమిటి? పదిసంవత్సరాలు ఇన్‌కం టాక్సురిటర్న్సు సబ్మిట్‌చెయ్యలేదు. యీ మహావ్యవస్థేకదా కాపాడింది ఆతప్పునుంచి?

మీవ్యవస్థ కాపాడలేదు. కాపాడింది మీరు! పార్లమెంటులో బ్రహ్మాండంగా నిలబడ్డారు ఆయన్ను సమర్థించి!

పార్టీయేనేను. నేనే పార్టీ. దేశమేనేను. నేనేదేశం. నేనుసమర్థిస్తే పార్టీ సమర్థించినట్టే. పార్టీ సమర్థిస్తే దేశం సమర్థించినట్టే!

అలాగే కరుణానిధినికూడా సమర్థించకూడదు? పాపం నలిగిపోతున్నాడు నాలుగువైపులా!

ములగమనండి మా మహానదిలో! అవేపోతాయి పాపాలూ గిపాలూ!

అప్పుడు మీరు అవినీతిని సమర్థించినట్టు అవదా? అవినీతిని ప్రోత్సహించినట్టు కాదా?

ఎలా అవుతుంది? నేను దేశాధినేతను. పార్టీకి అధినేతను. తరతరాలుగా త్యాగాల మీద త్యాగాలు చేసిన కుటుంబానికి చెందిన దాన్ని!

బాగుంది మీ ఆర్గుమెంటు! పోతే, కాన్‌స్టిట్యూషన్‌ను చిందర వందరగా, మీకు అనుకూలంగా వుండడం కోసం మార్చి పారెయ్యడంలో మీ ఆశయం ఏమిటి?

దానికో పెద్ద ఆశయం కావాలా మీపిచ్చిగాని. మనకు అనుకూలమైనదాన్ని యితర్లకు అనుకూలం అయేలా ఎప్పుడూ వుంచకూడదు. మన చెయ్యిదాటిపోయిన తర్వాతకూడా అది మరొకడికి ఉపయోగపడకూడదు!

ఎంతోమంది మహామహులు తీర్చిదిద్దిన కాన్‌స్టిట్యూషన్ అది. వారి మేధస్సుకంటె మీ మేధస్సు గొప్పదనా మీ ఉద్దేశం?

ఆ కాలంలో మేధస్సు అవసరమైంది. తెగరాస్తూ కూర్చున్నారు ఛాప్టర్ల మీద ఛాప్టర్లు. ఇప్పుడు కావలసింది కాన్‌స్టిట్యూషనూ మేధస్సూ కాదు. సోషలిజం. సోషలిజం దారికి ఏది అడ్డొచ్చినా అది సోషలిజానికి శత్రువే. కాగా అడ్డొచ్చే పేజీల్ని చించిపారేసి పనికొచ్చే పేజీల్ని రాసిపారేసి కలిపికుట్టేశా! ఎవర్నడిగి చేశారు యీపని? ప్రజల్ని అడిగి చేశారా?

పరకాయ ప్రవేశం

ప్రజలు మాకు "మేండేట్" యిచ్చిన తర్వాతనే గదా చేశాం !

ఇది చేస్తారనీ యిలా చేస్తారనీ యిచ్చారా "మేండేట్"?

ఎందుకిచ్చినా ఒకసారి యిచ్చేశారుగదా! ఆ తర్వాత ప్రజల్ని తీర్చి దిద్దడం, వాళ్ళకి క్రమశిక్షణ గరపడం, మరీ మితిమీరి ప్రవర్తిస్తే కటకటాల్లోకి తోసెయ్యడం యిదంతా వాళ్ళిచ్చిన హక్కే కదా మాకు?

ఇది మరీ బాగుంది? ఎంతెంత కాలం వుండాలి మీచేత కటకటాల్లోకి తొయ్యబడ్డ వాళ్లు ఆ బందిఖానాల్లో?

బుద్ధొచ్చేంతవరకూ, ఓటుపేరుతో పరిపాలనకు హక్కు సాధించుకున్న ప్రభుత్వానికి తలఒగ్గి వుంటామని ఒప్పుకునేంతవరకూ!!

బాగు బాగు! అలా ఒప్పుకోకపోతే?

అక్కడే వుంటారు. తిండి పెట్టడం లేదా మేము ఉచితంగా? బయట కష్టపడి సంపాదించుకుని తినాలి. లోపలున్నంతవరకూ బాధ్యత గాని కష్టం గాని మాదే కదా?

ఇది మరీ బాగుంది!—సరే! అసలు విషయానికి వచ్చేస్తాను. వచ్చే ఎన్నికల్లో మీరు ఓడిపోతే?

జరగనిదాన్ని గురించి ఆలోచించడం అన్నదీ జవాబుయివ్వడం అన్నదీ నాకు అలవాటు లేదు. శత్రుపక్షాలు గెలవ్వు!

అదేమిటి? ప్రతిపక్షాలు అనడానికి బదులు శత్రుపక్షాలు అంటున్నారు?

పోటీచేసి ఓడిపోయే వాటిని ప్రతిపక్షాలు అంటాన్నేను. పోటీ చేసి నన్ను ఓడించాలి అనుకునే వాళ్ళని శత్రుపక్షాలు అనడమే సమంజసం!

అసలు పోటీ అన్నది ఒకర్ని ఒకరు ఓడించుకోవడం గురించే గదా చేస్తారు?

అది దుర్మార్గపు పోటీ అంటాను. తాము ఓడిపోవడానికీ అధికారంలో వున్న వాళ్ళని గెలిపించడానికీ జరిగే పోటీ అయితేనే ఆరోగ్యకరమైన పోటీ!

ఏదైనా కానివ్వండి మీనిర్వచనం ! రేపు మీరు ఓడిపోవడమే జరిగితే?

నేను ఓడిపోవడమే జరిగినా వాళ్ళు గెలవరు. అంతవరకూ ఖాయం!

అంటే!

గెలవడానికి ఒక వంశం కావాలి. ఒక సాంప్రదాయం కావాలి. అధికారం చలాయించడానికి వంశపారంపర్యా అనుభవం గడించిన ఒకకుటుంబం కావాలి. యివేవీ లేని వాళ్ళు గెల్చినా ఒకటే గెలవకపోయినా ఒకటే. దేశాన్ని పరిపాలించలేరు. ప్రజలక్షేమం కోరీ దేశక్షేమం కోరీ, అలాటి పరిస్థితే వస్తే అప్పుడేం చెయ్యాలన్నది అప్పుడు మాత్రమే ఆలోచించుకోవలసిన సమస్య!

మొత్తంమీద గుర్తిస్తున్నారో లేదోగాని దేశంలో ముప్పాతిక భాగం మీకు వ్యతిరేకంగా వుంది. ఎమర్జన్సీ మిమ్మల్ని ప్రజలకు దూరం చేసింది. గోఖలే సిద్ధార్థ శంకర్‌రాయ్ సంజయ్‌గాంధీలు మీకున్న

డిక్టేటర్ షిప్

(3 వ పేజీ తరువాయి)

సమకూర్చుకుని అహింసా వ్రతంతో హాయిగా జీవిస్తుండగా, జైలుగోడలుదూకిపోయి ప్రభుత్వాన్ని వెక్కిరిస్తూ అగస్టు 15 విప్లవశంఖంపూరించి బ్రిటిష్‌ప్రభుత్వాన్ని దద్దలరిజేసిన జె. పి. యింకా యిప్పటికీ యిలా బ్రతికుండటం భావ్యంకాదు. ఇందిరా

"యిమేజ్" ని గంగలో ముంచేశారు అర్థం పర్థంలేని అక్రమమైన సలహాలెన్నో చెప్పేసి —చేయించేసి! ఏమంటారు?

దేశాన్ని గురించి నాకు బాగా తెలుసు. ప్రజల్ని గురించీ నాకు బాగా తెలుసు. సీజర్ని ఆరాధించిన ప్రజలే వీళ్ళు. సీజర్ని బ్రూటస్ చంపించేసి చంపించడానికి కారణాలేవో చెబితే నమ్మేసి బ్రూటస్‌కు చప్పట్లుకొట్టిన ప్రజలే వీళ్ళు. బ్రూటస్‌చేసింది అక్రమమంటూ మార్క్ ఆంటోనీ ఓ పెద్దఉపన్యాసం యిచ్చేస్తే ఆఉపన్యాసానికి మురిసిమరోసారి చప్పట్లుకొట్టేసి బ్రూటస్‌ని చంపేసిందీ యీ ప్రజలే. వీళ్ళు ఆనాడు సిండికేట్‌కూ చప్పట్లుకొట్టారు. ఎమర్జన్సీ డిక్లేర్ చెయ్యడానికి కొద్దిరోజులకు ముందు జయప్రకాశ్ ఉద్యమానికీ కొట్టారు. —అందర్నీ కటకటాల్లోకి తోసిపారేసి కాన్‌స్టిట్యూషన్ మార్చి పారేస్తే నాకూ కొట్టారు! ఇప్పుడు జయప్రకాష్‌కీ కొడుతున్నారు. మొరార్జీకీ కొడుతున్నారు. నాకూ కొడుతున్నారు! వీళ్ళు ఎవరికి నిజంగా కొడుతున్నారన్నదీ ఎవరు గెలుస్తారన్నదీ నాకు బాగాతెలుసు. ప్రతిపక్షాలు—ఐమీన్ శత్రుపక్షాలు జయించవు. జయించినా పరిపాలన చెయ్యలేవు. చేసేదరకూ రాదుకూడా!

ఒక్కొక్కటే అడుగుదామనుకుంటే అన్నీ మీరే చెప్పేశారు అడ్డూ ఆపూ లేకుండా. ఇంక నేనేమి అడగ్గలను? పోతే గాంధీగారుకావచ్చు మీ నాన్నగారుకావచ్చు మీరు కావచ్చు జె. పి. కావచ్చు ఒక్కొక్కరికి ఒక్కొక్కచరిత్రవుండి యింతింత నాయకులు కాగలిగారు. ఏచరిత్రాలేని మీ సుపుత్రుడు సంజయ్‌గాంధీ ఎమర్జన్సీ డిక్లేర్ చేసిన ఒక్క అర్ధ రాత్రి ఎలా యింత నాయకుడు కాగలిగినట్టు?

సోషలిజం సాధించడానికి వ్యక్తికి గతచరిత్రఅక్కర్లేదు. నాకుమారుడు సోషలిష్టు. అర్థరాత్రేకానక్కర్లేదు— అరక్షణంలో కాగలడు. అందునా త్యాగాలకూ దేశక్షేమానికీ చెందిన కుటుంబంలోంచివచ్చినవాడు. నాయకుడైపోయాడు. అయిపోతే ఏమిటి మునిగిపోయింది?

ఏమీమునిగిపోలేదు. మునసబుగారి కొడుకు మునసబు అన్నట్టు మీతర్వాత మీ సింహాసనాన్ని మీకుమారుడికి పట్టంగట్టాలన్న మీ వాంఛను సందేహిస్తోంది ప్రజ; అదో కారణం కావచ్చు మీరు ఓడిపోతే!

మేము ఓడినా మరొకళ్ళు గెలవరని చెప్పానుగా! శక్తివంచన లేకుండా సర్వదా మేము గెలుస్తాం. ఎప్పటికీ యీ దేశాన్ని కాపాడవలసిన బాధ్యత మా మీదనే వుంటుంది! వుండక తప్పదు! వుంచుకుంటాం కూడా!!

ఇది పొలిటికల్ సీజను గనుకనూ, కాగడా రాజకీయ దృక్పధానికి లోగడ పాఠకులు అలవాటుపడి వున్నారు గనుకనూ కొన్ని పేజీలు రాజకీయ వాతావరణానికి కేటాయించడం జరిగింది. ఎన్నికల తర్వాత రాజకీయాలంటవు —మామూలు జయసుధలూ జయప్రదలూ తప్ప!

ఎన్నికలమీద ఫిలిం ప్రముఖుల అభిప్రాయాలకు యీ సంచికలో స్థలం చాలలేదు. వచ్చేసంచికలో చదవండి— ఎడిటర్.

కాంగ్రెస్‌క్షేమం కోరైనా ఆయన ఆనాడే బ్రిటిష్‌వాళ్ళచేతులో చచ్చిపోయుండడం న్యాయం! ఏది ఏమైనా—

తను డిక్టేటర్ను కానంటోంది శ్రీమతి గాంధీ. ప్రజాస్వామ్యం బ్రతికి మళ్ళీ బట్టకట్టుకోవాలంటే ఇది ఆఖరు ఎలక్షన్స్ అంటున్నారు ప్రత్యర్థులు. సత్యం ప్రజలకు బాగా తెలుసు!

"1972లో ఇండియాలో డిక్టేటర్‌షిప్పుకు నాందీ ప్రస్తావన" అని 1958లోనే వ్రాసిన శ్రీయశ్వంతరావ్ కేశవరావ్ ప్రధాన్, "డిక్టేటర్‌షిప్" తర్వాత రాగల ప్రభుత్వాన్ని గురించి యిలా అభివర్ణించాడు.

"ఈడిక్టేటర్‌షిప్‌ను ప్రజలు అధిగమిస్తే-తప్పకుండా అధిగమిస్తారు," అంటూ శ్రీప్రధాన్ చిట్టచివరి జ్యోతిషనిర్ణయాన్ని యిలా వెల్లడించాడు.

"తర్వాత వచ్చేప్రభుత్వం (డిక్టేటర్‌షిప్ తర్వాత) కాలానుకూలంగా, ప్రజల్ని క్రమబద్ధంగానడిపించేందుకూ, ఈప్రజాస్వామ్యం ప్రపంచ ప్రజాస్వామ్యాల్లో తలమానికంగా నిలబడగల పరిస్థితికి చేరుకునేందుకూ కొంతకాలవ్యవధి అవసరమౌతుంది.... కాగా 1980నుంచి భారతప్రజాస్వామ్యం ప్రపంచ దేశాలకు ఆదర్శ పాత్రమౌతుందన్నది శాస్త్రం నిర్వచిస్తోంది"

చూద్దాం— యీధృవీకరణ "రిజల్టు" ఏమిటో!!

ఎన్నికలపట్ల ఫిలిం పారిశ్రామికులభావాలు

బొంబాయి ఫిలిం పరిశ్రమ రానున్న ఎన్నికలకు చెందినంతవరకూ ఇందిరా కాంగ్రెస్‌కు ఆల్‌ఔట్ సపోర్టును ప్రకటించింది.

కలకత్తా పరిశ్రమకు ప్రాతినిధ్యం వహిస్తున్న సత్యజిత్‌రే మృణాల్‌సేన్ వగైరా ప్రముఖులు వెంటనే ఎమర్జన్సీని రద్దుచేసి ఎన్నికలు జరపవలసిందిగా కోరారు ఇందిరాగాంధీని.

మద్రాసు పరిశ్రమ యింతవరకూ ఏ విధంగానూ బైటపడలేదు. శ్రీ డి. వి. ఎస్. రాజుగారు నర్సాపురం నుంచి పోటీ చేద్దామనుకున్నారు. కాని ఆ సీటు అల్లూరి సత్యనారాయణరాజుగారి కుమారుడికి లభించింది. ఆనాడు విపరీతమైన మెజారిటీతో గెల్చిన కళావాచస్పతి జగ్గయ్యకు యీనాడు అవకాశంరాలేదు. ఆయన ప్రయత్నించినట్టు వినబడలేదు కూడా.

దేశంలో స్టెబిలిటీ వుండాల్సిందే, పునాదులు పాతుకున్న కాంగ్రెస్‌కు ఓట్లు పడాల్సిందే. రాగాపోగా బలమైన ప్రతిపక్షం కూడా వున్ననాడే డెమోక్రసీ అన్నదానికి అందమూ అర్థమూ వుంటాయి అని అభిప్రాయపడుతున్నారు శ్రీ పి. పుల్లయ్యవంటి పితామహులు. మిగతా వార్తలు వచ్చే కాగడాలో.

Statement about owner-ship of

KAGADA

Rule 8 (Form IV)

1. Place of Publication : 19, 1st Cross Street, C.I.T. Nagar. Madras-600 035.
2. Periodicity of Publication: Fortnightly.
3. Printer and Publisher's Name, Nationality, Address: M. Mallikarjuna Rao ('Doctor'), Indian Bhanodaya Printers; 18, Ist Cross Street, C.I.T. Nagar, Madras-600 035.
4. Editor's Name, Nationality, Address: K. K. Sarma, Indian, 13, Shivaji Street, Madras-600 017.
5. Name & Address of individuals who own the Journal: M. Mallikarjuna Rao and K. K. Sarma (Partner)

I, M. Mallikarjuna Rao, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

1-3-'77 M. MALLIKARJUNA RAO

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor: K. Kameswara Sarma, Phone : 442036. Publisher; DOCTOR Phone: 441316

KAGADA 16 1-3-77 R. N. No. 8223/57 REGD. No. M. 7567. Re. 1

ఎన్నికలగోల:కాగడా జోశ్యం
తాడకోరికించుకున్నతారకథ
రానున్న పవిత్రమైన చిత్రాలు:
మడిబట్టలతోనే చూడాలట

కాగడా



సినీ ఓటెవరికి? ఫిలింపెద్దల బాణాలు